

కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 345 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శనివారం | 17 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## రెడ్ బుక్ అమలు పక్కా !

**వారిని వదిలేది లేదు : లోకేష్**



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్**
మంత్రి లోకేష్ రెడ్ బుక్ అమలు పైన కీలక వ్యాఖ్యలు చేసారు. వైసీపీ కొంత కాలంగా రెడ్ బుక్ గురించి చేస్తున్న వ్యాఖ్యలకు క్లారిటీ ఇచ్చారు. అధికారంలో ఉన్న సమయంలో భూములు దోచేసిన వారిని వదిలి పెట్టాలా అని ప్రశ్నించారు. రెడ్ బుక్ లో తప్పులు చేసిన వారి పేర్లు ఉన్నాయని..వారికి శిక్ష పడేలా చేయటం ఖాయమని స్పష్టం చేసారు. అన్నాక్యాంటీన్లకు డబ్బులు లేవని చెప్పిన వైసీపీ..సర్వే రాళ్ల **మిగతా 2లో..**



# పోలవరం బాబుకు పెద్ద పరీక్ష!

**నవంబరు ఒకటో తేదీ నుంచి వచ్చే ఏడాది జూలై 31 లోపు నిరంతరాయంగా డయాఫ్రమ్‌వాల్ పనులు చేపట్టేలా కార్యాచరణ**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
పోలవరం ప్రాజెక్టు పై నిపుణుల కమిటీ క్లారిటీ ఇచ్చింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత అమరావతి..పోలవరం తమ ప్రాధాన్యత అంశాలుగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం డయాఫ్రం వాల్ వివాదం ప్రాజెక్టు కొనసాగింపుకు ఇబ్బందిగా మారింది. దీంతో, ఈ వ్యవహారంలో అంతర్జాతీయ నిపుణుల కమిటీ ప్రాజెక్టు పరిశీలించి..నివేదిక ఇచ్చింది. కీలక సూచనలు చేసింది. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం కీలకం కానుంది. కమిటీ నివేదిక పోలవరం పాత డయాఫ్రమ్ వాల్‌కు మరమ్మతులు చేసుకునే అవకాశముందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ పేర్కొంది. అదే సమయంలో మరో కీలక సూచన చేసింది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టు భద్రతరీత్యా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించుకోవచ్చునని కూడా పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర జలసంఘం సూచనలను పరిగణనలోకి తీసుకుంది. పోలవరం ప్రాజెక్టును ప్రత్యక్షంగా పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల కమిటీ పోలవరం ప్రాజెక్టు అథారిటీకి 53 పేజీల నివేదికను **మిగతా 2లో..**

## ప్రధాని మోడీకి యూనస్ ఖాన్ ఫోన్

**బంగ్లాలో హిందువులపై కీలక హామీ**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** బంగ్లాదేశ్‌లో హిందువులపై హత్యాచారాలు కొనసాగుతున్న నేపథ్యంతో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఈ అంశంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహమ్మద్ యూనస్ ఖాన్ ఫోన్ చేశారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని యూనస్‌ఖాన్ ప్రధాని నరేంద్ర మోడీకి హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ యూనస్ ఖాన్ తనకు ఫోన్ చేసి మాట్లాడినట్లు ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్య, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల బంగ్లాదేశ్ కోసం భారత దేశ మద్దతు కొనసాగుతుందని యూనస్‌కు స్పష్టం చేసినట్లు మోడీ పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలో **మిగతా 2లో..**

## కాశ్మీర్‌లో కమలం కల తీరుతుందా ?




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
మొత్తానికి జమ్మూ కాశ్మీర్ ఎన్నికలకు నగారా మోగింది. జమ్ము కాశ్మీర్ కి సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రంలో మొత్తం 90 స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 4న విడుదల కానున్నాయి. దాంతో దేశంలో ఆసక్తికరమైన ఎన్నికలకు తెర లేస్తోంది. ఎందుకు ఆసక్తి అని చెప్పాలంటే కాశ్మీర్ లో ప్రజా ప్రభుత్వం అన్నది లేదు. దాదాపుగా **మిగతా 2లో..**

## టీపీసీసీ అధ్యక్షుడిగా అనూహ్య ఎంపిక?

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ముఖ్యమంత్రికి సమాన పదవి పీసీసీ అధ్యక్షుడు. పార్టీ రాష్ట్ర సారథిగా కాంగ్రెస్ లో ఆ పదవిలోని వ్యక్తికి దక్కే గౌరవమే వేరు. ఉమ్మడి ఏపీలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు డీఎస్, కేశవరావు, కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో బొత్స సత్యనారాయణ వంటి కీలక నాయకులు పీసీసీ సారథులుగా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన పదేళ్లు కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే ఉంది. ఆ **మిగతా 2లో..**



## జగన్‌తో బెంగళూరులో ఐపీఎస్‌ల భేటీ ?



**మెమోల జారీ వెనుక షాకింగ్ రీజన్..!**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారన్న కారణంతో 16 మంది ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్ ఇవ్వకుండా పక్కనబెట్టేసింది. దీనిపై వివాదం కొనసాగుతుండగానే ప్రభుత్వం వీరికి రోజూ డీజీపీ కార్యాలయానికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకూ **మిగతా 2లో..**



## వైసీపీని ఖాళీ చేయిస్తున్న టీడీపీ

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీకి ఏపీలో అధికారం పోయింది. అది కూడా ఘోరాతి ఘోరంగా జరిగింది. ప్రతిపక్ష హోదాకు తగిన సీట్లు అయిన 18 సీట్లు కూడా రాని దుస్థితి ఏర్పడింది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయింది వైసీపీని గ్రౌండ్ లో లేకుండా పూర్తి స్థాయిలో ఖాళీ చేయిస్తున్న నేపథ్యం కనిపిస్తోంది. ఏ మాత్రం ఆలోచన లేకుండా వైసీపీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు అంతా చేరిపోతున్నారు. ఏపీలో వందకు పైగా మున్సిపాలిటీలు అలాగే 12 దాకా కార్పొరేషన్లు ఉన్నాయి. ఇందులో విజయవాడ విశాఖ కార్పోరేషన్లు పెద్దవి. అయితే విశాఖ కార్పోరేషన్ దాదాపుగా టీడీపీ హస్తగతం అయినట్లే. స్థాయీ సంఘం ఎన్నికల్లో పదికి పదిమంది **మిగతా 2లో..**

## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయం


**కేసీఆర్‌కు టాప్ పోస్ట్, కేటీఆర్‌కు పీసీసీ: బండి సంజయ్**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కవితకు బెయిల్ వస్తుందని.. ఆ తర్వాత బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం అవుతుందంటూ సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలు చేయడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. అతి త్వరలో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం కాబోతుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ను పీసీసీ చీఫ్ చేస్తారని జోస్యం చెప్పారు. అలాగే, కవిత బెయిల్ పై కావాలనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమని అన్నారు బండి సంజయ్. ఆ తర్వాత కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, కవితకు రాజ్యసభ సీటు ఖాయమని వ్యాఖ్యానించారు. పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదని అన్నారు. కవిత బెయిల్ కు.. బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీది ముగిసిన అధ్యాయమన్నారు. ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు **మిగతా 2లో..**

## మాజీ ఎంపీ గల్లాకు కీలక పదవి

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
మాజీ ఎంపీ గల్లా జయదేవ్ డీసెంట్ గా రాజకీయాల్లో పనిచేశారు. రెండు సార్లు ఆయన గుంటూరు నుంచి టీడీపీ తరఫున ఎంపీగా నెగ్గారు. ఆయన ఎలాంటి వివాదాలు లేకుండానే పనిచేసుకుని పోయారు. ఆయనది పొలిటికల్ గా మంచి నేపథ్యం ఉన్న కుటుంబం. ఆయన తల్లి గల్లా అరుణకుమారి మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇక గల్లా జయదేవ్ ప్రముఖ సినీ నటుడు దివంగత సూపర్ స్టార్ కృష్ణ అల్లుడు అన్నది తెలిసిందే. ప్రస్తుత సూపర్ స్టార్ మహేష్ బాబు కు బావ. అలా **మిగతా 2లో..**



## జిల్లా పేరు మార్పు !



**హిందూపురంపై బాలయ్య కీలక వ్యాఖ్యలు!**

**అనంతపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**
గతంలో 13 జిల్లాలతో ఉన్న విభజిత ఆంధ్రప్రదేశ్ ను వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 26జిల్లాలుగా మార్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాను రెండుగా విభజిస్తూ పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లాను ఏర్పాటు చేసింది. ఇక్కడే ఓ సమస్య వచ్చింది. జిల్లాకు సత్యసాయి **మిగతా 2లో..**




## పిఠాపురంలో భారీ ప్రాజెక్ట్

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ తరఫున పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీచేసిన ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ 70వేలకు పైగా భారీ మెజారిటీ సాధించి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన ఐదు మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. పిఠాపురం నుంచి విజయం సాధించిన తర్వాత అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కొనుగోలు చేశారు. అందులో సొంత ఇంటిని నిర్మించుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పలువురు స్థిరాస్తి వ్యాపారులు పిఠాపురం ప్రాంతంలో భూములు కొనుగోలు చేస్తుండటంతో వాటి ధరలకు రెక్కలు వచ్చాయి.

**24 గంటలు అందుబాటులో ఉండేలా :** పిఠాపురంలో పవన్ కల్యాణ్ స్థానాన్ని **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## రెడ్ బుక్ అమలు పక్కా!

కోసం భారీ గా ఖర్చు చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రెడ్ బుక్ అమలు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలేది లేదని ప్రచారంలో చెప్పానని లోకేష్ గుర్తు చేసారు.రెడ్ బుక్ విషయంలో ఊరూరా వెళ్లి మాట్లాడనని వివరించారు. దీనిపై ప్రజలకు తాను హామీ ఇచ్చానన్నా రు. దానికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. అందుకే ఎన్నికల్లో ప్రజలు మాకు మంచి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన కొన్ని అంశాలపై యాక్షన్ తప్పదన్నారు. ముఖ్యంగా లిక్కర్, ఇసుక దందాలు కొనసాగాయని చెప్పుకొచ్చారు.

**పోలవరంపై తేల్చేసిన కమిటీ :**

వారిని వదిలేది లేదు మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకు వ్యవహారం గురించి కీలక విషయాలు వెల్లడించారు మంత్రి. అగ్రిగోల్డ్ భూమి పత్రాలు తీసుకుని, ఫేక్ పత్రాలు క్రియేట్ చేసి.. ఆయా భూములను సొంతం చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత వాటిని అమ్మేశాడన్నారు. ఇలాంటి వాటిపై యాక్షన్ తీసుకోకూడదా అని ప్రశ్నించారు. ఇంకా లిక్కర్, ఇసుక దందాలపై చర్యలు తప్పవంటూ లోకేష్ క్లారిటీ ఇచ్చారు. వైసీపీ ఎమ్మెల్యేలు పేదవారిని అవమానించారన్నారు. పేద ప్రజల కోసం ఎవరు పని చేస్తున్నారు అనేది ప్రజలు పరిశీలించాలని తెలిపారు. కేసుల్లో ఉన్న నేతలు మంగళగిరి నియోజవర్గం చేనేత వర్గాలకు జీఎస్టీ తొలగింపుకు కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ ఢిల్లీలో ధర్నా సమయంలోనూ రెడ్ బుక్ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రస్తుతం జోగి రమేష్ భూముల కేసులో అరెస్ట్ అయ్యారు. టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో జోగి రమేష్ విచారణ కు హాజరు కానున్నారు. ఇదే కేసులో మరి కొందరు వైసీపీ నేతలు విచారణ ఎదుర్కోవాల్సి ఉంది. ఇక, కొడాలి నాని..వల్లభనేని వంశీ పైన కేసులు ఉన్నాయి. దీంతో..రాజకీయంగా రానున్న రోజుల్లో చోటు చేసుకొనే పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## పెద్ద పరీక్ష !

పంపారు. కార్యచరణ పోలవరం సాగునీటి ప్రాజెక్టులో ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్యలో వీలైనంత త్వరగా ప్రస్తుత డయాఫ్రమ్ వాల్‌కు సమాంతరంగా కొత్త డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించుకోవచ్చని నివేదికలో స్పష్టం చేసారు. ఈ ఏడాది నవంబరు ఒకటో తేదీ నుంచి వచ్చే ఏడాది జూలై 31 దాకా నిరంతరాయంగా డయాఫ్రమ్‌వాల్ పనులు చేపట్టేలా కార్యాచరణను అమలు చేయాలి. ప్రాజెక్టులో చేపట్టాల్సిన మిగిలిన పనులన్నింటిపైనా ఇన్వెస్టిగేషన్, డిజైన్‌ల రూపకల్పన కొనసాగించుకోవచ్చని నిపుణుల బృందం సిఫారసు చేసింది. మెయిన్ డ్యామ్ పనులకు సంబంధించి డిజైన్లు, నిర్మాణ పనులపై వర్క్‌షాపును నిర్వహించాలని సూచించింది. నిర్మాణ యాజమాన్య విధానంలో భాగంగా క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని తెలిపింది. పాత డయాఫ్రమ్ వాల్‌కు మరమ్మతులు చేసే అవకాశమున్నప్పటికీ... కేంద్ర జల సంఘం ఆలోచనల మేరకు కొత్త డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించుకోవచ్చని పేర్కొంది. ప్రస్తుత డయాఫ్రమ్‌వాల్ నిర్మాణంలో వినియోగించిన మెథడాలజీనే కొత్త డయాఫ్రమ్‌వాల్ నిర్మాణానికి ఉపయోగించాలని సూచించింది. షెడ్యూల్‌లోగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు వీలుగా వనరులను సిద్ధం చేయాలని పేర్కొంది. ఇక, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం అథారిటీతో చర్చించనున్నారు. ఆ తరువాత ప్రాజెక్టు పైన తీసుకొనే నిర్ణయం పైన స్పష్టత రానుంది.

పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు.

ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతకాలం పెత్తనం చాలాయించిన వైసీపీ నాయకులకు సైలెంట్ అయిపోతున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోని పెద్దలు, టీడీపీ, జనసేన నాయకులు వరుసగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాడిపత్రిలో జేసీ బ్రదర్స్ ముందు తోక తిప్పితే ఇలాగే ఉంటుంది, పాపం లాయర్ పరిస్థితి ? ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఓ వెలుగు వెలిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు చెక్ పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు టీడీపీ నాయకులు చకచకా రంగం సిద్ధం చేస్తున్నారని తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు సర్వనాశనం చేశారని సీఎం చంద్రబాబుతో సహ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పుడు అదే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఆ పోలవరం నీళ్లు రాయలసీమకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖా మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లెలో మీడియాతో మాట్లాడిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వం మీద ఆరోపణలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని, వైసీపీ ప్రభుత్వం నిర్లక్షం కారణంగా పోలవరం ప్రాజెక్టు పనుల్లో నాణత్య తగ్గిపోయిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి అయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, పోలవరంతో పాటు పెండింగ్ ప్రాజెక్టు పనులు అన్ని పూర్తి చెయ్యాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు, ఎన్ని ప్రాజెక్టులు ప్రారంభించారు అనే విషయంపై బహిరంగ చర్చకు వైసీపీ నాయకులు సిద్ధం కావాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వైసీపీ నాయకులకు సవాలు విసిరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి భూ అక్రమణలకు, ఇసుక అక్రమ రావాణా దందాలకు పాల్పడ్డారని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన అక్రమాలు మరెక్కడా జరగలేదని, వారి పాపాలు వారినే నీడలా వెంటాడుతున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజక వర్గం టీడీపీ ఇన్ చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి ఆరోపించారు. త్వరలో పెద్దిరెడ్డి ఫ్యామిలీ జాతకాలు మొత్తం బయటకు వస్తాయని, వారు చేసిన పాపాలలో వారే కొట్టుకునిపోతారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు.

## యూనస్ ఖాన్ ఫోన్

బంగ్లాదేశ్‌లో మైనారిటీల పరిస్థితిని మోడీ ప్రస్తావించిన విషయం తెలిసిందే. హింస నెలకొన్న బంగ్లాదేశ్‌లో జనజీవనం త్వరలోనే సాధారణ స్థితికి వస్తుందని ఆకాంక్షించారు ప్రధాని మోడీ. పొరుగుదేశంలో ఉన్న హిందువులు ఇతర మైనారిటీలు దాడులకు గురవడంపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. అక్కడ ఉన్న మైనార్టీలు, హిందువుల సురక్షితను భారత్ కోరుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలోనే యూనస్‌ఖాన్ ప్రధాని మోడీకి ఫోన్ చేసి ప్రస్తుత పరిస్థితిని వివరించడం గమనార్హం. బంగ్లాదేశ్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చిందని యూనస్ ఖాన్.. మోడీకి తెలిపారు. జనజీవనం సాధారణ స్థితికి చేరుకుందని చెప్పారు. శనివారం వర్చువల్‌గా జరగనున్న వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో పాల్గొనాలన్న మోడీ ఆహ్వానానికి యూనస్ అంగీకరించారు. యూనస్ ఖాన్‌ఇటీవల మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై ఓ కార్యక్రమంలో స్పందించారు. హక్కులు అందరికీ సమానమని, మానవులంతా ఒకటేనని తెలిపారు. మతమేదైనా ప్రజాస్వామ్యంలో అందరం మనుషులమేనని అన్నారు. ఇప్పుడు మోడీకి ఫోన్ చేసి హిందువులు, ఇతర మైనారిటీల రక్షణ విషయంపై హామీ ఇచ్చారు.

## కల తీరుతుందా ?

ఆరేడు ఏళ్ళు అయిపోయింది. 2014లో బీజేపీకి 25 సీట్లు పీడీఎఫ్ కి 28 సీట్లు వస్తే కలసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అయితే ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం సాగలేదు. మొదట పీడీఎఫ్ అధినేత ముఫ్తీ మహమ్మద్ సయ్యద్ సంకీర్ణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన 2015లో మరణించడంతో ఆయన కుమార్తె మొహబూబా ముఫ్తీ బీజేపీ మద్దతుతో సీఎం అయ్యారు. 2018 జూన్ దాకా సాగిన ఆ ప్రభుత్వం బీజేపీ మద్దతు ఉపసంహరణతో కుప్ప కూలింది. ఇక 2019 ఆగస్ట్ 5న జమ్మూ కాశ్మీర్ కి స్వతంత్ర ప్రతిపత్తిని రద్దు చేయడంతో పాటు కేంద్ర పాలనలోకి తీసుకుని వచ్చారు. సరిగ్గా అయిదేళ్ల పాటు కేంద్రం పర్యవేక్షణలో పాలన సాగింది. ఈ మధ్యలో స్థానిక ఎన్నికలు జరిగాయి. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ పీడీఫ్ కలసి కూటమి కట్టి 105 లోకల్ బాడీస్ ని గెలిచాయి. అలా బీజేపీకి గట్టి ఝలక్ ఇచ్చాయి. ఆ తరువాత 2024 మేలో జరిగిన జమ్మూ కాశ్మీర్ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ రెండు ఎంపీ సీట్లు గెలుచుకుంటే నేషనల్ కాన్ఫరెన్స్ రెండు ఎంపీ సీట్లు గెలుచుకుంది. ఒక సీటు ఇండిపెండెంట్ గెలుచుకుంది. ఇక్కడ కాంగ్రెస్ కి ఒక్క సీటూ దక్కలేదు. అలాగే పీడీఫ్ కూడా గెలవలేదు. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో చూస్తే గెలిచి సత్తా చాటాలని బీజేపీ భావిస్తోంది. కానీ జమ్మూలో 43 సీట్లు ఉంటే కాశ్మీర్ లో 47 సీట్లు ఉన్నాయి. జమ్మూలో మూడు సీట్లు పెరిగాయి. జమ్మూలోనే బీజేపీకి పట్టు ఉంది. ఇక బీజేపీ ఓట్ల శాతం 2008లో 12.45 శాతం ఉంటే 2024 ఎంపీ ఎన్నికల నాటికి అది 23 శాతానికి పెరిగింది. దాంతో పాటు ఓటింగ్ కూడా ఎంపీ ఎన్నికల్లో బాగా జరిగింది. ప్రజలు మార్పు కోరుకుంటే తాము అధికారంలోకి రావచ్చు అని బీజేపీ చూస్తోంది. ఇక ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా విడిగా పోటీ చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ లీడర్ ఫరూఖ్ అబ్దుల్లా ప్రకటిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల షెడ్యూల్‌ని ప్రకటించడంపై నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ప్రభుత్వం కొలువు తీరి సంవత్సరాలు గడిచిపోయాయి. ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ఎన్నికవ్వాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేయనుందని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఫరూక్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక జమ్మూ కాశ్మీర్ లో కాంగ్రెస్ ఒకనాటి సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి గులాం నబీ ఆజాద్ డెమొక్రటిక్ ఆజాద్ పార్టీ పేరుతో 2022 సెప్టెంబర్ 27న పార్టీని ప్రకటించారు. ఈ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయింది. మరో వైపు పీడీఎఫ్ కి 8 శాతం ఓట్లు కాంగ్రెస్ కి తొమ్మిది శాతం ఓట్లు లభించాయి. జమ్మూ కాశ్మీర్‌లో పోటీ ప్రధానంగా నేషనల్ కాన్ఫరెన్స్ కి బీజేపీకి మధ్యే ఉంది అని లోక్ సభ ఎన్నికలు నిరూపించాయి. జమ్మూలో బీజేపీ పట్టు సాధిస్తోంది కాశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్ కి ఆధిపత్యం స్పష్టంగా ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని బీజేపీ పట్టుదలగా ఉంది. జమ్మూ కాశ్మీర్ లో మొత్తం 87.09 లక్షల మంది ఓటర్లు 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్నారు. అంతే కాదు జమ్మూ కాశ్మీర్‌లో దాదాపు 3.71 లక్షల మంది మొదటి సారి ఓటర్లు ఉన్నారు. దీంతో ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అదే కాదు ఆర్టికల్ 370 రద్దు తర్వాత అలాగే, దశాబ్దం తర్వాత అంటే 2014 తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. కాబట్టి దేశమంతా ఈ ఎన్నికలను చూస్తుంది. అలాగే దాయాది పాకిస్థాన్ అలాగే పొరుగు దేశం చైనా కూడా ఈ ఎన్నికలను నిశిత పరిశీలన చేస్తాయి. ఈ ఎన్నికల్లో కమలం కల నెరవేర్చుకుని కాశ్మీర్ ని చేజిక్కుంచుంటుదా అన్నది చూడాల్సి ఉంది. అంతే కాదు అసలు 370 ఆర్టికల్ ని రద్దు చేసింది. అయిదేళ్ళ పాటు కేంద్ర పాలనలో ఉంచడం అన్నీ కూడా పరిస్థితిని సానుకూలం చేసుకునేందుకే కానీ జమ్మూలో హిందువుల మద్దతు బీజేపీకి ఉన్నా కాశ్మీర్ ముస్లిందిది ఆధిపత్యం. అలా నేషనల్ కాన్ఫరెన్స్ ఎక్కువ సీట్లు గెలిస్తే ఎలా అన్నది చూడాలి బీజేపీ అయితే నమ్మకంగా బరిలోకి దిగుతోంది.

## అనూహ్య ఎంపిక?

సమయంలోనూ టీపీసీసీ సారథులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి పనిచేశారు. నేటి టీపీసీసీ చీఫ్ రేపటి ముఖ్యమంత్రి అనే అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో ఉంటుంది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీ కాలం గత నెలలోనే పూర్తయింది. ప్రభుత్వ సారథిగా పెద్ద బాధ్యతలు మోయాల్సి ఉన్న నేపథ్యంలో రేవంత్ స్థానంలో టీపీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర మంతనాలు సాగించింది. అయితే, అవి ఒక కొలిక్కిరాలేదు. మధ్యలో ఆషాఢమూ అడ్డు వచ్చింది. ఇప్పుడు ఆషాఢం పోయి మంచి రోజులు వచ్చిన నేపథ్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కొత్త సారథి ఎంపిక తెరమీదకు వచ్చింది. రేవంత్ గురువారం ఉమ్మడి ఖమ్మంలో పర్యటించారు. అటునుంచి వచ్చాక ఢిల్లీ వెళ్లారు. అధినాయకత్వంతో సమావేశం కానున్నారు. కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న టీపీసీసీ అధ్యక్షుడి నియామకాన్ని తేల్చేయనున్నారు. దీంతోపాటు అత్యంత కీలకమైన మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించనున్నారు. అయితే, టీపీసీసీ చీఫ్ గా ఎవరిని నియమించాలో కూడా నిర్ణయించేశారని సమాచారం. రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ అభిప్రాయం కీలకం కానుంది. టీపీసీసీ అధ్యక్షుడి ఖరారులో కీలక పరిణామలు జరిగాయి. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యుల పేర్లు తెర మీదకు వచ్చాయి. మొన్నటివరకు మహేశ్ కుమార్ గౌడ్ కు ఖాయమైందని భావిస్తుండగా, అంతలోనే మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేరు గట్టిగా వినిపించింది. ఈ మేరకు ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవిని గిరిజన వర్గానికి ఇవ్వాలనే డిమాండ్ దీనివెనుక బలంగా వినిపిస్తోంది. అయితే, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేరు ఇంకా బలంగా తెరపైకి వచ్చింది. దీనికి కారణం.. వర్గీకరణ. ఎస్సీల వర్గీకరణ తెలంగాణలో ప్రధానాంశంగా ఉంది. సుప్రీం కోర్టు ఇటీవల వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది. మరోవైపు ఈ ఘనతను బీజేపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. తెలంగాణలో మాదిగలు అధికం. వీటన్నిటి నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్ కు పీసీసీ అధ్యక్ష పదవి ఇస్తే మంచిదని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. అంతేకాదు.. లక్ష్మణ్ ఎన్ఎస్ యూఐ నుంచి ఎదిగారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా.. పార్టీనే మొదటినుంచి నమ్ముకుని ఉన్నారు. దీంతోనే ఆయన పేరును గట్టిగా ప్రతిపాదిస్తున్నట్లు తెలుస్తున్నది. మాజీ ఎంపీ మధు యాస్కీ కూడా రేసులో ఉన్నారు. రేవంత్ తన పర్యటనలో 20 నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆమోదం లభించే అవకాశం కనిపిస్తోంది. పార్టీ విభాగాలకు అధ్యక్షుల నియామకం, మంత్రి పదవుల విస్తరణ వంటివి సరేసరి. ఢిల్లీలో ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధులతోనూ సీఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చర్చించనున్నారు. కాగా, రేవంత్ ఢిల్లీ పర్యటనతో ఇన్ని పదవులపై ఒకేసారి స్పష్టత రానుండడం గమనార్హం.

## ఐపీఎస్‌ల భేటీ ?

అక్కడే ఉండి హాజరు నమోదు చేసి వెళ్లాలంటూ మెమోలు ఇచ్చింది. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు రోజుకో కారణం చెప్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో పోలీసు అధికారిగా పనిచేసిన టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఐపీఎస్ అధికారులకు మెమోలు ఇవ్వాల్సి రావడంపై ఇవాళ మరో షాకింగ్ విషయం చెప్పారు. వైఎస్ జగన్ ను బెంగళూరులో వెళ్లి కలవడం వల్లే వీరికి మెమోలు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. అంతే కాకుండా వీరిపై డీజీపీ విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐపీఎస్ లకు మోమోల జారీపై వస్తున్న విమర్శలపై వర్ల రామయ్య ఘాటుగా స్పందించారు. గతంలో సీనియార్టీలో 15వ స్థానంలో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా నియమించినప్పుడు వీరంతా ఎందుకు మాట్లాడలేదని వర్ల రామయ్య ప్రశ్నించారు.


## విలీనం ఖాయం

పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోందన్నారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని చెప్పారు. అతి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం కావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ను విలీనం చేసుకుంటే కవితకు బెయిల్ వస్తుందనడం మూర?త్వమేనని బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీ నేతలపై మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీని విలీనం చేసుకుంటేనే మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా? అని ప్రశ్నించారు. బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ న్యాయస్థానాలపై బురద జల్లుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయస్థానం పరిధిలోని అంశమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని రేవంత్ సర్కారును బండి సంజయ్ ప్రశ్నించారు. నువ్వు కొట్టినట్లు చెయ్.. నేను ఏడ్చినట్లు చేస్తానంటున్నట్లుంది కాంగ్రెస్,బీఆర్ఎస్ తీరు అంటూ ఎద్దేవా చేశారు.

## వైసీపీని ఖాళీ చేయిస్తున్న టీడీపీ

సభ్యులను టీడీపీ కూటమి గెలిపించుకుంది. దాంతో పాటు వైసీపీ విశాఖ కార్పొరేషన్ లో మైనారిటీలో పడిపోయింది. దాంతో మేయర్ కూటమికే దక్కుతుంది. అలాగే చిత్తూరు, నెల్లూరు, ఒంగోలు కార్పోరేషన్లు టీడీపీ ఖాతాలో పడిపోతున్నాయి. ఏ మాత్రం ఒత్తిడి లేకుండానే వైసీపీకి చెందిన కార్పోరేటర్లు అంతా టీడీపీ వైపు క్యూ కడుతున్నారు. అధికార పార్టీలో ఉంటే మేలు అన్న తీరున ఈ చేరికలు కొనసాగుతున్నాయి. మరో వైపు చూస్తే మునిసిపాలిటీలకు మునిసిపాలిటీలు టీడీపీ వశం అవుతున్నాయి. మాచర్ల, హిందూపురంలలో దాదాపుగా మెజారిటీ కాపోరేటర్లు టీడీపీ బాటన పట్టారు. రానున్న రోజులలో మరిన్ని మునిసిపాలిటీలు టీడీపీ వైపు టర్న్ అవుతాయని అంటున్నారు. 2021లో ఏపీలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క తాడిపత్రి తప్ప అన్ని మున్సిపాలిటీలు వైసీపీ గెలుచుకుంది. ఇపుడు సీన్ మొత్తం రివర్స్ అవుతోంది. అధికార పార్టీ లో చేరేందుకు ఉవ్విళ్లూరుతూ వైసీపీ కౌన్సిలర్లు కార్పోరేటర్లు ముందుకు సాగడం విశేషం. వచ్చిన వారిని వచ్చినట్లే కండువాలు కప్పి టీడీపీ చేర్చుకుంటోంది. మొత్తం మున్సిపాలిటీలు అన్నీ టీడీపీ ఖాతాలో పడతాయని అంటున్నారు. దీనికి మహా అయితే ఒకటి రెండు నెలల సమయం సరిపోతుంది అని అంటున్నారు. ఇది జరిగిన తరువాత స్థానిక సంస్థల చట్టానికి సవరణలు చేస్తారు అని అంటున్నారు. ఆ సవరణలు చేస్తే కనుక మేయరు చైర్మన్ల మీద అవిశ్వాసం పెట్టడానికి వీలు కుదురుతుంది. దాంతో ఈలోగానే బలం కూడదీసుకుని టీడీపీ ఒక వ్యూహం ప్రకారమే ముందుకు సాగుతోంది అని అంటున్నారు. పట్టణాలలలో చూస్తే కనుక గ్రౌండ్ లెవెల్ లో వైసీపీ కనిపిస్తుందా అన్నట్లుగా ఈ చేరికలు ఉంటున్నాయి. ఇది జరిగిన తరువాత రూరల్ లోనూ ఫోకస్ పెడతారు అని అంటున్నారు ఎంపీటీసీలు జెడ్పీటీసీల మీద కూడా ఫోకస్ పెడితే వారంతా అధికార టీడీపీ కూటమిలో చేరుతారు అని అంటున్నరు. దాంతో ఏపీలో ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్లు అలాగే మండల పరిషత్తులు కార్పోరేషన్లు, మునిసిపాలిటీలు అన్నీ కూడా మరి కొద్ది నెలలలో మొత్తానికి మొత్తం కూటమి ఖాతాలో పడిపోవడం ఖాయమని అంటున్నారు. అంటే వైసీపీని గ్రౌండ్ లెవెల్ లో లేకుండా చేస్తే ప్రయత్నం అన్న మాట. స్థానిక ప్రజా ప్రతినిధులు ఉంటే పార్టీ బతుకుతుంది. వారే పార్టీ యాక్టివిటీని నిర్వహిస్తారు. కానీ వారంతా ఇపుడు టీడీపీలో చేరితే వైసీపీ మొదటి నుంచి వర్క్ స్టార్ట్ చేయాల్సి వస్తుంది. క్యాడర్ కూడా కకావికలం అవుతున్న వేళ ఒక ప్లాన్ ప్రకారమే వైసీపీని క్షేత్ర స్థాయిలో లేకుండా చేయాలన్నది టీడీపీ కూటమి చేస్తోంది అని అంటున్నారు. ఇక్కడ చిత్రమేంటి అంటే ఇంత జరుగుతున్నా వైసీపీ నుంచి ఏ మాత్రం ఆపే ప్రయత్నం చేయలేకపోవడం, పార్టీ నేతలు అంతా నియోజకవర్గాల స్థాయిలో సైలెంట్ అయిపోయారు. దాంతో ఎవరు ఏమిటో అర్ధం కాని పరిస్థితి. ఈ పరిణామాలు కూడా టీడీపీ కూటమికి ఎంతో ఉపకరిస్తునాయని అంటున్నారు. ఇదే కనుక జరిగితే వైసీపీ మళ్ళీ పార్టీ పుట్టిన నాటి పరిస్థితికి చేరుకుంటుందని అంటున్నారు. మరి మొదటి నుంచి పార్టీని బిల్డప్ చేయడం అంటే కష్టతరమైన వ్యవహారమే. అయితే గెలిచిన వారే వైసీపీ బలం కాదని, క్యాడర్ ప్రజలే అసలైన బలం అని వైసీపీ నేతలు చెబుతున్నారు. ప్రజలలో ఒక్కసారి మార్పు వచ్చి వైసీపీకి అనుకూలత పెరిగితే మళ్లీ పార్టీ పుంజుకోవడం ఏమంత కష్టం కాదు అన్నది ఆ పార్టీ పెద్దల ఆలోచనగా ఉంది అంటున్నారు.

## ఆదిరెడ్డి అప్పారావుకు శుభాకాంక్షలు తెలిపిన మీసాల నాగమణి వారి బృందం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రి పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదర్శి మీసాల నాగమణి ఆద్వర్యంలో మాజీ శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు పుట్టినరోజు సందర్భంగా ఆయన టీడీపి మహిళలు శాలువా కప్పి పూల బొకే సమర్పించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నాగమణి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు మా అన్న అప్పారావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు మంచి ఆరోగ్యం ప్రసాదించి అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలి అని ,రాబోయే రోజుల్లో టీడీపిలో మరింత ఉన్నతమైన స్థానం ఆయనకు దక్కాలి అని ఆయన నేతృత్యం లో రాజమండ్రి కార్పొరేషన్ లో కూటమి అఖండ విజయం సాధించాలి అని ఆమె కోరారం.ఈ కార్యక్రమంలో 31వ వార్డు ఇన్చార్జ్ చింత జోగు నాయుడు, సెక్రెటరీ వీర రాము, పైల రాంబాబు, చుక్కాకుల శ్రీను, చుక్కాకుల రమణి, తురసారి వెంకటలక్ష్మి వార్డు కమిటీ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మాజీ ఎంపీ గల్లాకు కీలక పదవి

ఆయనకు ఎంతో బ్యాక్ గ్రౌండ్ ఉన్న తన పని తాను చేసుకుని పోయేవారు. అలాంటి ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేయలేదు. తానుగానే తప్పుకున్నారు. అయితే ఆయన టీడీపీకి ఈ రోజుకీ సానుభూతిపరుడిగా ఉన్నారు. అవకాశం ఉంటే మళ్లీ రాజకీయాల్లోకి వస్తాను అని కూడా అప్పట్లోనే హింట్ ఇచ్చారు. ఇపుడు టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. దాంతో గల్లా జయదేవ్ ని మళ్లీ పొలిటికల్ గా మెయిన్ ట్రాక్ లోకి తీసుకుని రావాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. గల్లా జయదేవ్ కి బాబు ఒక మంచి పోస్ట్ ని రెడీ చేసి పెట్టారని టాక్ అయితే నడుస్తోంది. ఆ పోస్టు ఏంటి అంటే ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిది. అంటే ఈ పదవి కేబినెట్ ర్యాంక్ హోదాతో ఉంటుంది. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రానికి మధ్య వారధిగా ఉంటూ అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో చర్చలు జరుపుతూ ఏపీకి మేలు చేసే పదవి. ఈ కీలకమైన పదవిని గతంలో కంభంపాటి రామ్మోహన్ రావు లాంటి సీనియర్లకు బాబు ఇచ్చేవారు. ఈసారి మాత్రం ఆయన గల్లా జయదేవ్ వైపు మొగ్గు చూపుతున్నారు అని అంటున్నారు. గల్లా జయదేవ్ రెండు సార్లు ఎంపీగా పనిచేశారు. ఆయనకు ఢిల్లీలో కేంద్ర పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయి. పైగా తనకు అప్పగించిన పనులను ఆయన జాగ్రత్తగా చేసుకుంటూ పోతారు అని పేరు. దాంతో పాటు ఆయనను ఫ్యూచర్ లో మళ్లీ పార్టీలో క్రియాశీలం చేసే ఆలోచన కూడా ఉందిట. అందుకే గల్లాకే ఈ పదవి అని అంటున్నారు. మొత్తానికి గల్లా జయదేవ్ ఎంపీగా పోటీ చేయకపోయినా ఆయనకు కేబినెట్ ర్యాంక్ పదవి అయితే రెడీ అవుతోంది. నామినేటెడ్ పదవుల పందేరంలో గల్లాకు ఈ పదవిని ప్రకటించనున్నారు అని అంటున్నారు.

## జిల్లా పేరు మార్పు !

పేరు పెట్టడం వరకూ ఓకే కానీ.. పుట్టపర్తిని జిల్లా కేంద్రం చేయడంపై మాత్రం ఆందోళనలు జరిగాయి. ఇక ప్రధానంగా హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అయితే స్వయంగా నాటి నిరసనల్లో పాల్గొన్నారు. హిందూపురంను జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలంటూ పాదయాత్రా చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే హిందూపురంకు ఆ హోదా తీసుకొస్తామంటూ ప్రకటన చేశారు! ఈ నేపథ్యంలో ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాజాగా ఈ విషయంపై స్పందించారు బాలయ్య. అవును... ఏపీలో ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ సమయంలో బాలయ్య తాజాగా హిందూపురంలో పర్యటించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అన్న క్యాంటిన్ ను ప్రారంభించారు.. స్వయంగా అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న సమయంలో... శ్రీసత్యసాయి జిల్లా క్యాపిటల్ గా హిందూపురం అంశం ప్రస్థావన వచ్చింది. దీనిపై స్పందించిన బాలయ్య... ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచినట్లు తెలిపారు. జిల్లా పేరు మార్చైతే ఉండదు కానీ... హిందూపురం ను జిల్లా కేంద్రంగా పరిగణించమని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. దీంతో... ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం ఇప్పుడు పుట్టపర్తి నుంచి హిందూపురంకి మారుతుందా? అనే అంశం తెరపైకి వచ్చింది. కాగా... ఇవాళ హిందూపురంలో సుడిగాలి పర్యటన చేస్తున్న బాలయ్య.. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పిఠాపురంలో భారీ ప్రాజెక్ట్

మరింత బలోపేతం చేసేందుకు రామ్ చరణ్, ఉపాసన ఓ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలతోపాటు చుట్టుపక్కల జిల్లాలవారికి అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో అపోలో ఆసుపత్రిని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. దీనికోసం పిఠాపురంలో పది ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ విషయాన్ని చిరంజీవి, పవన్ కల్యాణ్ సేవాసమితి జాతీయ అధ్యక్షుడు రవణం స్వామినాయుడు ఓ కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారు. పిఠాపురం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా కొత్త బ్రాంచ్ ప్రారంభం కాబోతోందన్నారు. రాబోయే రోజుల్లో స్వర్గలోకం ఎక్కడో ఉండదని, అది పిఠాపురంలోనే ఉంటుందనే విషయాన్ని అందరూ చూస్తారని స్వామినాయుడు వ్యాఖ్యానించారు.

మారిపోతున్న పిఠాపురం రూపురేఖలు

చిరంజీవి తాజాగా వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర చిత్రం చేస్తున్నారు. త్రిష కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను పిఠాపురంలోనే నిర్వహించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది నిజమైతే మెగా కుటుంబ సభ్యులంతా కలిసి పిఠాపురంను పవన్ కల్యాణ్ కంచుకోటగా మార్చే ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పొచ్చు. మరికొందరు మెగా కుటుంబ సభ్యులు కూడా పిఠాపురంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను దత్తత తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నారంటున్నారు. ఇవన్నీ కార్యరూపం దాల్చితే పిఠాపురం రూపురేఖలు మారిపోతాయని చెప్పొచ్చు.

# ఎడిటర్ వాయిస్

## ఎన్నికల తీరిదీ!

దేశంలో ప్రజాస్వామ్యానికి ఎంత దుర్గతి పట్టిందో.. త్రిపురలో జరిగిన మూడెంచల స్థానిక సంస్థల ఎన్నికలు విదితం చేస్తున్నాయి. 2019 నాటి మూడంచెల స్థానిక సంస్థల ఎన్నికలకూ, ఐదేళ్ల తరువాత జరిగిన ప్రస్తుత ఎన్నికలకు ఏమాత్రం తేడా లేదు. అప్పుడూ ఇప్పుడూ అవే దుర్మార్గాలూ, దౌర్జన్యాలూ, కిడ్నాప్‌లూ, హత్యలూ బిజెపి ఏలుబడిలో నిత్యకృత్య మయ్యాయి. పోటీలో గెలుపోటములు సంగతలా ఉంచుదాం. ప్రత్యర్థి పార్టీల వారిని నామినేషన్లను వెయ్యనివ్వని ప్రజాస్వామ్య వ్యతిరేక దుష్ట సంస్కృతి త్రిపురలో 2019 ఎన్నికల నుంచి రాజ్యమేలుతోంది. ఈ ఆగస్టు 8న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఇప్పుడు వెల్లడవుతున్నాయి. త్రిపురలో 606 గ్రామ పంచాయతీలకు (మొదటి అంచెకు) సంబంధించి 6,370 సీట్లు ఉన్నాయి. నామినేషన్ల పరిశీలన నంతరం మూడో వంతు సీట్లలోనే ప్రత్యర్థి పార్టీల పోటీ పడుతున్నాయని సుస్పష్టమైంది. అంటే నామినేషన్ల పరిశీలన పూర్తి అయ్యేటప్పటికి 6,370 స్థానాలకుగాను 4,349 స్థానాల్లో బిజెపి మినహా ఏ పార్టీ కూడా నామినేషన్ వేయలేకపోయింది. బిజెపి మూకలు బరితెగించి ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకున్నాయి. వెనక్కి తిరిగి వెళ్లని వారిని గాయపరిచారు. పొడిచి చంపారు. ఈ ఎన్నికల్లో జిల్లా పరిషత్ స్థానానికి అభ్యర్థిగా పోటీ చేసిన సిపిఎం నాయకుణ్ణి పోలీసుల ఎదుటే హత్య చేశారు. పోలీసుల ఎదుట నామినేషన్లు వేయాల్సిన దుస్థితి నెలకొంది. దాడులు, దౌర్జన్యాలు, నరమేధం సాగిస్తున్న బిజెపిపై వామపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా?నామినేషన్లను ఆ యా పంచాయతీల్లో కాకుండా పోలీసుల సమక్షంలో వేయాలని ప్రకటించింది. బిజెపి రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తున్న పోలీసుల సమక్షంలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ మరింత హాస్యాస్పదమైంది. వేలాది స్థానాల్లో నామినేషన్లు వేయడానికి వెళ్లిన వామపక్షాల వారిని అధికార పార్టీ మూకలు వెంటాడి దాడులు చేస్తుంటే పోలీసులు ఎక్కడా నిలువరించలేక పోయారు. పైగా నామినేషన్లు వేయడానికి వస్తున్న వారిని తరిమి కొట్టారు. అందువల్లనే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మూడింట రెండు వంతుల సీట్లు బిజెపి ఖాతాలోకి చేరిపోయాయి. ప్రతిపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ తదితర వామపక్ష పార్టీల వారిని, కాంగ్రెస్ వారిని పోలీసుల ఎదుట నామినేషన్లు వెయ్యనివ్వని కారణంగానే బిజెపికి మూడింట రెండు వంతుల సీట్లు ఏకగ్రీవాలయ్యాయి. ఇక మిగిలిన 2,021 (మూడో వంతు) స్థానాలకే ఎన్నికలు జరిగాయి. ఈ అననుకూల పరిస్థితుల్లో సిపిఎం, తదితర వామపక్షాల వారు దాడుల భరిస్తూనే నెత్తురోడుతూనే వెళ్లి కొన్నిచోట్ల నామినేషన్లు వేయగలిగారు. ఆ ఎన్నికల ఫలితాలు మొన్న ప్రకటించారు. వాటిలో బిజెపికి 1,598, సిపిఎం కు 150, కాంగ్రెస్‌కు 146, తిప్ర మోతా పార్టీకి 102 స్థానాలు వచ్చాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి 5,945 సీట్లు వచ్చాయి. రెండో అంచె అయిన 35 పంచాయతీ సమితులకు సంబంధించి 423 స్థానాలకు బిజెపి ఒక్క పార్టీయే అన్నింటికీ నామినేషన్లు వేసింది. ఇందులో సగం సీట్లలో ప్రతిపక్షాలను నామినేషన్లు వేయనివ్వలేదు. నామినేషన్ల ఉపసంహరణల అనంతరం 190 స్థానాలు బిజెపి ఖాతాలో పడిపోయాయి (ఏకగ్రీవాలయ్యాయి). మిగతా 233 స్థానాలకు ఎన్నికల జరిగాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 205, కాంగ్రెస్‌కు 8, సిపిఎం కు 7 స్థానాలు లభించాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి 405 స్థానాలు వచ్చాయి. మూడో అంచె అయిన 8 జిల్లా పరిషత్తులకు సంబంధించిన 116 స్థానాల్లో 114 స్థానాలకే ఎన్నికలు జరిగాయి. రెండు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. మిగతా 114 స్థానాల్లో నామినేషన్లు వేయకుండా బిజెపి చేసిన ప్రయత్నం విఫలం కావడానికి కారణం సిపిఎం అభ్యర్థి హత్యకు గురవ్వడమే. తమ మూకలు చేసిన ఈ హత్యతో బిజెపి వెనుకంజ వేసింది. దానివల్ల ఈ అంచె ఎన్నికలకు ప్రతిపక్షాలు పోటీ చేయడానికి పెద్దగా అడ్డంకులు ఏర్పడలేదు. అయినా ఎన్నికల ప్రచారాలు చేసుకోనివ్వలేదు. వామపక్షాల కార్యకర్తలను పోలీసులు చెల్లాచెదురు చేశారు. ఎన్నికలను బూటకం చేశారు.




ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# తుంగభద్ర నీటి వృధ

ఎంతటి నిపుణతతో, సమర్థతతో నిర్మించిన ప్రాజెక్టు అయినా నిర్వహణ సక్రమంగా లేకపోతే కన్నీటి వృధగానే మిగులుతుంది. ప్రకృతిలోని సమస్త భౌతిక వస్తువులు మార్పు చెందడం సహజం. తుంగభద్ర జలాశయపు గేటు విరిగిపోవడం అసహజమేమీ కాదు. అయితే ప్రతి సంవత్సరం వర్షాలకు ముందుగానే జలాశయపు గేట్లు, లాకుల లాంటి వాటన్నింటి పనితీరును సక్రమంగా పరీక్షించాలి. గేటు కొట్టుకు పోయే పరిస్థితి వచ్చిందంటే పర్యవేక్షణ సరిగా లేదని అర్థం. కనీసం గ్రీజు కూడా సకాలంలో పూయకపోవడంతో షెట్టర్లు మొరాయించిన పరిస్థితిని చూస్తున్నాము. కాలువల్లో పెరిగిపోయిన కంప చెట్లు, తెగిపోయిన కల్వర్టులు, ప్రతి సంవత్సరం పడుతున్న గండ్లు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనాలు. దప్పిక వేసినప్పుడు బావులు తవ్వడం మన ప్రభుత్వాలకు అలవాటయ్యింది. ఈ ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు ఇవ్వడంలో, సిబ్బందిని నియమించడంలో విఫలమైన ప్రభుత్వాలు, వీటి నిర్వహణను గాలికి వదలి ప్రభుత్వాధినేతల ప్రాపకం కోసం వెంపర్లాడే ఉన్నతాధికారులు ఈ పరిస్థితికి బాధ్యులు. గతంలో పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు విరిగిపడడం, రెండు సంవత్సరాలకు ముందు అన్నమయ్య ప్రాజక్టు, బి.టి (భైరవాని తిప్ప) ప్రాజెక్టు గేటు లీకేజి ద్వారా నీరు వృధా కావడం, ఇప్పుడు ఏకంగా గేటే ప్రవాహంలో కొట్టుకుపోవడం చూస్తున్నాము. ప్రభుత్వ నేతలు, సాగునీటి ఉన్నతాధికారులు వీటి నుంచి గుణపాఠాలు నేర్చుకోవడంలేదు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం అలవాటుగా మారింది. వీటి బాధ్యతారాహిత్యం ఫలితంగా రైతాంగానికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని కప్పిపుచ్చుకుంటున్నారు. అనంతపురం జిల్లాలో గత సంవత్సరం ఖరీఫ్‌లో మొత్తం 31 మండలాల్లో 28 మండలాలు, రబీలో 18 మండలాలను కరువు మండలాలుగా గత ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఖరీఫ్‌లో 4.5 లక్షల హెక్టార్లు సాగు కావలసి వుండగా జులై చివరి నాటికి కేవలం 80 వేల హెక్టార్లలో మాత్రమే సాగు అయ్యిందంటే పరిస్థితి ఎంత దయనీయంగా వుందో అర్థమవుతుంది. రాయలసీమ వ్యాప్తంగా తరతమ తేడాలతో ఇదే పరిస్థితి వుంది. డ్రిప్ ద్వారా చుక్క చుక్క నీటితో పంటలు సాగు చేస్తున్న సీమ రైతుల కళ్ళ ముందు పదుల టియంసీల నీరు వృధాగా పోతుంటే వారు అనుభవించే మానసిక వ్యధను పాలకులు గుర్తించడంలేదు. ఎన్నికలకు ముందు ప్రతి ఎకరాకు నీళ్ళు ఇస్తామని, రాయలసీమను సశ్యశ్యామలం చేస్తామని పాలక, ప్రతిపక్షాలు పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. వున్న ప్రాజెక్టులను కూడా సక్రమంగా పర్యవేక్షించడం, నిర్వహించడం చేతకాని పాలకులు ప్రతి ఎకరాకు ఎలా, ఎక్కడి నుండి నీళ్ళు ఇస్తారని ప్రజలు నిలదీస్తారనే భయం, సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతూనే వున్నారు.

**తుంగభద్ర డ్యాం చరిత్ర :** తుంగభద్ర నది కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రవహిస్తుంది. తుంగ–భద్ర నదులు కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో ప్రారంభమై షిమోగా 'కూడాలి' వద్ద కలిసి అక్కడి నుండి తుంగభద్రగా మారుతుంది. అక్కడి నుండి 531 కిలోమీటర్లు ప్రవహించి మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. రాయలసీమ, పల్నాడు ప్రాంతాలలో 1867–1905 మధ్య తీవ్ర కరువులు వచ్చి లక్షల మంది చనిపోయారు. కరువుల నుండి ప్రజలను కాపాడలేకపోతే తమ పాలనకే ముప్పు వస్తుందని గ్రహించిన బ్రిటీష్ వలస పాలకులు ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక ప్రయత్నాలు చేశారు.



విజయనగర రాజుల కాలంనాడే తుంగభద్ర నదిపై నిర్మించిన 17 ఆనకట్టలను పరిశీలించిన బ్రిటీష్ చీఫ్ ఇంజనీర్ కల్నల్ స్మార్ట్ తుంగభద్ర డ్యాం నిర్మాణంపై 1902లో భారత ప్రభుత్వపు మొదటి నీటిపారుదల శాఖ కమిషన్‌కు రిపోర్టు పంపారు. ఆ తర్వాత 1906లో లార్డ్ మెకంజీ సమగ్ర నివేదికను పంపారు. అనేక మార్పులు, చేర్పుల తర్వాత 1930లో మద్రాసు–హైదరాబాద్ (నిజాం ప్రభుత్వం) ప్రభుత్వాలు జాయింట్ ప్రాజెక్టుగా తుంగభద్ర జలాశయ నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించాయి. 1944 జూన్‌లో ఆ రెండు ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందం ప్రకారం మల్లాపురం (ప్రస్తుతం డ్యాం వున్న స్థలం) వద్ద ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. 1945లో ప్రారంభించిన పనులు 1948లో హైదరాబాద్‌లో నైజాం ప్రభుత్వం పతనమైన తర్వాత, ప్రముఖ ఇంజనీర్ ఎం.విశ్వేశ్వరయ్య బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్‌గా ఎన్నిక కావడంతో వేగవంత మయ్యాయి. 1958 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తయింది. ఈ జలాశయంలో 131.30 టియంసీల నీరు నిల్వ వుండేటట్లు నిర్మించారు. ఈ ప్రాజెక్టు నుండి సుమారు 230 టియంసీల నీరు ప్రవహిస్తుంది. 1953 జులై 1న కుడి, ఎడమ కాలువలకు మొదటిసారిగా నీరు వదిలారు.

**బిజెపి కపటత్వం :** అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు జీవనాడి తుంగభద్ర ప్రాజెక్టు. డ్యాం నుండి ఎగువ (హెచ్.ఎల్.సి) కాలువ కర్ణాటకలో 105.437 కి.మీ ప్రవహించి, 4200 క్యూసెక్కుల సామర్థ్యంతో అనంతపురం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ జిల్లాలో 84.243 కి.మీ ప్రవహించి మిడ్ పెన్నార్ ప్రాజెక్టులోకి చేరుతుంది. ఈ కాలువ ద్వారా కర్ణాటక 17.50 టియంసీలు, ఆంధ్రప్రదేశ్ 32.5 టియంసీలు వినియోగించుకోవాలి. దిగువ (ఎల్ఎల్‌సి) కాలువ కర్ణాటకలో 25.58 కి.మీ ప్రవహించి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ కాలువ ద్వారా కర్ణాటక 22.5, ఆంధ్ర 29.50 టియంసీల నీరు వినియోగించుకోవాలి. 131 టియంసీల సామర్థ్యంతో నిర్మించిన తుంగభద్ర డ్యాం పూడిక వల్ల నేడు వంద టియంసీలకు మించి నిలువ పెట్టే పరిస్థితి లేదు. దీనికితోడు ఈ రెండు కాల్వలకు ఎగువ ప్రాంతంలో కర్ణాటక వుండడంతో కిందకు నీరు రాకుండా అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. కర్ణాటకలో మరోసారి బిజెపి అధికారంలోకి రావడం కోసం భద్ర నదిపై 'భద్ర ఆనకట్ట'ను నిర్మించాలని అప్పటి కర్ణాటక ప్రభుత్వం తీర్మానించడం, వెనువెంటనే జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించి 2022 కేంద్ర బడ్జెట్‌లో రూ.5,500 కోట్లను కేటాయించడం ఆగమేఘాల మీద జరిగిపోయాయి. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రధాన నీటి ఆధారం భద్రా నదే. ఈ ప్రాజెక్టు వల్ల తుంగభద్ర ప్రాజెక్టులోకి నీరు పూర్తిగా తగ్గిపోతుంది. దీనివల్ల నిత్య కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ ప్రాంతం ముఖ్యంగా అనంతపురం జిల్లా తీవ్రంగా నష్టపోతుంది. ఈ జిల్లాకు వుండే ఒకే ఒక నికర సాగు నీటి వనరు హెచ్.ఎల్.సి మాత్రమే. దీనికింద 1,45,236 ఎకరాల ఆయకట్టు వుంది. డ్యాం చరిత్రలో ఏనాడు పూర్తి ఆయకట్టు సాగు కాలేదు. ఇప్పుడు తుంగభద్ర గేటు కొట్టుకుపోవడానికి కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కారణమని, ఆ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా వ్యవహరించాలని రెండు రాష్ట్రాల మధ్య తగాదాలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కొంపకు నిప్పు పెట్టి నీళ్ళతో ఆర్పమని సలహా చెప్పినట్లు వుంది బిజెపి తీరు. 31 టియంసీల సామర్థ్యంతో నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు వాలుగా వుండడంతో వరద నీటి ప్రవాహం వల్ల పూడిక పెరిగి ప్రతి సంవత్సరం 1/2 టియంసి తగ్గిపోతూ వస్తుంది. దీనివల్ల బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునళ్లు ఇచ్చిన తీర్పుల కేటాయింపులకు, వాస్తవ నీటి వినియోగానికి చాలా వ్యత్యాసం వుంది. ఈ ప్రాంత రైతులు, మేధావుల ఒత్తిడితో గతంలో ఎన్.టి.రామారావు, ఆ తర్వాత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నీటి సామర్థ్యం పెంచడానికి, హెచ్.ఎల్.సి కి సమాంతర కాలువ నిర్మించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు.

### ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన

# రాజమండ్రి ఆటోవర్కర్స్ యూనియన్

**కోటగుమ్మం సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వాసంశెట్టి గంగాధరరావు**

**అవినీతి నిర్మూలనకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కోటగుమ్మం సెంటర్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలం దేశ స్వాతంత్ర్యమన్నారు. ప్రస్తుతం దేశంలో పెరిగిపోయిన అవినీతి, అక్రమాలు, అన్యాయాలను అరికట్టేందుకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా యూనియన్ అండగానిలిచిఆదుకుంటుందని గంగాధరరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ సిటీ అధ్యక్షుడు పి.లక్ష్మీనరసింహారావు, మట్టపర్తి ధనరాజు, జోగా శ్రీనివాసరావు, ఎస్.కె.శ్రీనివాస్, అద్దేపల్లి దేముడు, అత్తిలి రవి, డి.పురుషోత్తమ రావు, పి.నరసింహారావు, కె.సత్యనారాయణ, కె.దాసు, తోట రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో రైతు మృతి

**విద్యుత్? అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగలు పంట పొలాల కిందకు వేలాడడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం**





**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలమూరు విద్యుత్ ఘాతానికి గురై రైతు మృతిచెందిన ఘటన ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్సై ఎం.అశోక్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ నాయకులతో కలిసి మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన ముచ్చారి వీర్రాజు (40) అనే కౌలు రైతు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నారని,గ్రామ శివారులో మురికి కాలువ వద్ద ఉన్న తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పశువుల మేత(పచ్చగడ్డి) సేకరించుకుని ఇంటికి తెచ్చుకునే క్రమంలో ప్రమాదవశాత్తు 33 కెవి విద్యుత్ తీగ తగిలి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారన్నారు.అయితే విద్యుత్? అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగలు పంట పొలాల కిందకు వేలాడడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే స్థానిక రైతులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. వీర్రాజు కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు దివ్యాంగుడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

### తూర్పు గోదావరి జిల్లా ఎన్ఎస్‌యుఐ సేకరించిన

# వాయినాడ్ విరాళాలు మొత్తం 1,13,000




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల కేరళ రాష్ట్రం లో వయనాడ్ ప్రదేశంలో కొండ చర్యల విరిగి వరదలలో 400 మందికి పై గా నివాసితులు కనుమరుగు అయిపోయారు. వాయినాడు విపత్తులో ఎన్ ఎస్ యు ఐ ఎనలేని సేవలు చేయడమే కాక తూర్పుగోదావరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం విద్యార్థుల వద్ద 1, 13,000 రూపాయలు విరాళాల రూపాయి నా సేకరించి రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి పట్టాభి రామయ్య చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో చెక్కున అందజేశారు. ఈ కార్యక్రమం మాజీ పి.సి.సి. అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ ఎస్.ఎ.కె. అర్షద్,పి.సి.సి. వైస్ ప్రెసిడెంట్ వేగి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, పిరిడి భగత్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు సాయి దుర్గా ప్రసాద్, మనోజ్ కుమార్, సాయి దుర్గా ప్రసాద్, మనోజ్ కుమార్, ఉమాకాంత్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మాట్లాడుతూ పట్టాభిరామయ్యకు ఎన్ ఎస్ యు ఐ తూర్పుగోదావరి జిల్లా విద్యార్థి విభాగానికి ప్రశంసించారు.

# సుప్రీంకోర్టు తీర్పు పట్ల ఎమ్మెల్సీ కుడిపూడి హర్షం




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏ రాష్ట్రం నుండి అయితే ఖనిజ సంపదను యాజమాన్యాలు తరలించక పోతున్నాయో ఆదాయంలో 50 శాతం రాయల్టీని ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని సుప్రీం జస్టిస్ చంద్ర చూడ్ ఆధ్వర్యంలో 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇవ్వడం పట్ల ఆంధ్ర ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మీడియాతో శుక్రవారం అన్నారు. 30 ఏళ్లుగా చమురు సంస్థల అయినా వేదాంతి. రిలయన్స్. ఓ. ఎన్ . జి.సి ఏపీలో 50 లక్షలకోట్లు రాయల్టీ చెల్లించాల్సి ఉందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రానికి చెందిన ఎంపీలు రాజ్యసభ సభ్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఆ దిశగా ప్రయత్నం చేయాలని కుడిపూడి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆ నిధులు వస్తే అమరావతి. పోలవరం నిర్మాణాలకు వరల్డ్ బ్యాంకు దగ్గర అప్పు చేయవలసిన అవసరం లేదని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ తీర్పు పై ప్రధానినరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి నిధులు తేవడానికి కృషి చేయాలని కుడుపూడి మీడియా సమావేశంలో కోరారు.

# కేదారేశ్వర గుహలోని నాలుగు స్తంభాల వెనుక ఉన్న రహస్యాలు














హిందూ పురాణాల ప్రకారం, కలియుగం అంతం కావడానికి ముందు కొన్నిసంకేతాలు కనిపిస్తాయి. ముఖ్యంగా కలియుగం అంతమయ్యే సమయంలో కొన్ని ప్రత్యేక సంఘటనలు జరుగుతాయని పోతులూరి బ్రహ్మం గారు తన కాలజ్ఞాన గ్రంథంలో ప్రస్తావించారు. వీటన్నింటితో పాటూ కళ్ల ముందు కనిపించే మరో సంకేతమే హరిశ్చంద్ర కోటలో ఉన్న శివాలయం. ఇక్కడ ఉండే గుహలోని దేవాలయంలో కలియుగానికి లింక్ ఉందని స్థానికులు చెబుతారు. అక్కడ ఉన్న శివాలయంలో 5 అడుగుల శివలింగం ఉంటుంది. దానిపై ఉన్న రాయి కిందకు జారకుండా ఆపుతూ నాలుగు స్తంభాలు ఉంటాయి. ఈ స్తంభాలే యుగాంతం గురించి వివరస్తాయని చెబుతారు స్థానికులు. ఎందుకంటే ఈ గుడిలో ఉన్న నాలుగు స్తంభాలు సత్య యుగం, త్రేతా యుగం, ద్వాపర యుగం, కలియుగానికి ప్రతీకలుగా భావిస్తారు. ఈ సందర్భంగా కలియుగానికి..ఈ దేవాలయానికి ఉన్నసంబంధమేంటి.. ఈ నాలుగు స్తంభాల వెనుక ఉన్న రహస్యాలేంటో ఇప్పుడే చూసెయ్యండి...

ఎవరు నిర్మించారంటే..

స్థానికుల కథనం మేరకు.. ఈ ఆలయాన్ని 6వ శతాబ్దంలో హరిశ్చంద్రగడ్ కోట లోపల కలచూరి రాజవంశం నిర్మించింది. గొప్ప గొప్ప ఋషులలో ఒకరైన చాంగ్‌దేవ్ ఇక్కడే ఉండి 14వ శతాబ్దంలో ప్రసిద్ధ గ్రంథమైన తత్వసార్ రచించాడు. ఈ ఆలయానికి సమీపంలో మూడు గుహలు ఉన్నాయి. అందులో ఒక గుహలో 5 అడుగుల శివ లింగం ఉంది.

నాలుగు యుగాలకు ప్రతీకగా..

కేదారేశ్వరాలయంలోని నాలుగు స్తంభాలు కేవలం నిర్మాణ అంశాలు మాత్రమే కాకుండా హిందూ పురాణాలలో ప్రతీకాత్మకతను కలిగి ఉన్నాయని ఒక సిద్ధాంతం చెబుతోంది. ఇక్కడ ఉండే నాలుగు స్తంభాలు నాలుగు యుగాలను సూచిస్తుంది. అవి సత్య యుగం, త్రేతా యుగం, ద్వాపర యుగం, కలి యుగం. ప్రస్తుతం ఈ లింగం ఒక స్తంభంపై మాత్రమే నిలబడి ఉండగా.. మరో మూడు స్తంభాలు పడిపోయాయి. ఆఖరి స్తంభం కూడా విరిగిపోతే కలి యుగం అంతం అయిపోతుందని చాలా మంది నమ్మకం.

పవిత్ర జలాలు..

కేదారేశ్వర గుహలో ఉండే దేవాలయం కేవలం మతపరమైన ప్రదేశం మాత్రమే కాదు. సహజంగా ఏర్పడిన గుహలో ఉంది. ఈ గుహ లోపలికి వెళ్లేందుకు ప్రవేశ ద్వారం చాలా ఇరుకుగా ఉంటుది. అయితే గుహ లోపలికి వెళ్లాక, అందమైన శివలింగాన్ని చూడొచ్చు. ఇక్కడి లింగం స్వయంభువుగా వెలిసిందని చాలా మంది నమ్మకం. అంతేకాదండోయ్ ఈ ఆలయంలో మరో విశేషం ఏంటంటే.. శివలింగంపైకి జలపాతం అందంగా దూకుతూ ఉంటుది. ఈ నీరు ఎక్కడా ఆగకుండా ప్రవహిస్తుందని స్థానికులు చెబుతారు. ఈ జలపాతంలోని పవిత్ర జలాలు ఆధ్యాత్మిక, వైద్యం చేసే లక్షణాలను కలిగి ఉన్నాయని భక్తులు చెబుతారు.

సాహస ప్రయాణం..

మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ జిల్లాలో ఉండే విశాలమైన హరిశ్చంద్రగడ్ కోట సముదాయంలో ఉన్న కేదారేశ్వర్ గుహ దేవాలయాన్ని చేరుకోవడం అంత సులభమేం కాదు. ఎంతో సాహసం చేయాలి. ఈ దివ్యమైన ప్రదేశాన్ని చూడాలంటే పశ్చిమ కనుమలలోని కఠినమైన భూభాగాలను దాటుకుంటూ,పచ్చని అడవుల మధ్య ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ కేదారేశ్వర గుహ దేవాలయం కేవలం ప్రార్థనా స్థలం మాత్రమే కాదు.. ఇది ఒక ఆధ్యాత్మిక ఒయాసిస్. ఈ గుహ లోపల ఉన్న ప్రశాంత వాతావరణం, దాని చుట్టూ ఉన్న సహజ సౌందర్యం, ప్రశాంతత, అంతర్గత శాంతి కోరుకునే వారు, ధ్యానం చేయాలనుకునే వారు ఈ ఆలయానికి వస్తారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/ ఆగస్టు/17/2024

www.viswamvoice.com







## ఎందరో త్యాగ ధనుల

# ప్రాణత్యాగంతో స్వాతంత్ర్యం

### పసలపూడిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### దాత సహకారంతో విజేతలకు మెమొంటోలు బహుకరణ

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎందరో త్యాగ ధనుల ప్రాణత్యాగంతో స్వాతంత్ర్యం వచ్చిందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పసలపూడి గ్రామంలో శ్రీ కర్రి సుబ్బారెడ్డి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుమిల్లి వెంకట రమణ అధ్యక్షతన ఘపంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ చాపల పనసరాముడు పతాకావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ అహింసావాదంతో బ్రిటిష్ వారినుంచి స్వాతంత్ర్యం తెచ్చిన మహోన్నత వ్యక్తి పూజ్య బాపూజీ అని, అంతే కాకుండా ఎందరో త్యాగ ధనుల ప్రాణత్యాగంతో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ 78 ఏళ్లలో భారత దేశం ప్రపంచంలో గుర్తింపు పొందిందని చాలా దేశాలకు మార్గదర్శకంగా ఉందన్నారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్కూలులో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు దాత ద్వారంపూడి రామ చంద్రారెడ్డి (డి.ఆర్.సి.రెడ్డి) తమ సొంత ఖర్చుతో మెమొంటోలు, బుక్స్, స్పోర్ట్స్ మెటీరియల్, డ్రాయింగ్ మెటీరియల్, పెన్నులు బాక్సులు మొదలగు బహుమతులను డి ఆర్ సి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

# పేదవాని ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం

**రు. 5 రూపాయలకే భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుంది**

**నగరంలో కోరి సెంటర్, జి జి హెచ్, సుబ్రహ్మణ్యం మైదానంలలో పునః ప్రారంభించిన అన్న క్యాంటీన్లు**

**అన్న క్యాంటీన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాప్రధాన కేంద్రం రాజమహేంద్రవరంలో నేడు మూడు అన్న క్యాంటీన్లు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సుబ్రహ్మణ్యం మైదానం ఆవరణలోని అన్నా క్యాంటీన్ ను కలెక్టర్ పి.ప్రశాంతి నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ లలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, కష్టజీవులు పేద వర్గాలు ప్రజలకు సంపూర్ణ ఆహారాన్ని అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ లను ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం మూడు వేళల్లో అన్నాక్యాంటీన్‌లో రు. 15/- రూపాయలకే భోజనం, అల్పాహారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టోకెన్లు జారీ చేసి తదుపరి ఆమేరకు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పేదవాని ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు నేడు పునః ప్రారంభించు కుంటున్నామన్నారు. నగరంలో తొలి దశలో క్వారీ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్, సుబ్రహ్మణ్య మైదానంలోని మూడు ప్రదేశాల్లో అన్న క్యాంటీన్ ను ప్రారంభించామని తెలిపారు. రు. 5/-రూపాయలకే అల్పాహారం, రు. 5/- రూపాయలకు భోజనం అందిస్తున్న ఈ అన్న క్యాంటీన్ ను పేద ప్రజలందరూ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్న ఎన్టీఆర్ "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు" అనే నినాదంతో పేద ప్రజల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కృషి చేశారన్నారు. అన్నా క్యాంటీన్ ద్వారా రు. 15 రూపాయలకే అల్పాహారంతో పాటు రెండు పూటల భోజనం సౌకర్యం పేదవారి ఆకలి తీర్చే బృహత్తర కార్యక్రమాన్ని నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు అన్న క్యాంటీన్ పునః ప్రారంభించుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ అన్నా క్యాంటీన్ లో అల్పాహారాన్ని తీసుకోవడం జరిగింది. ఇటువంటి నాణ్యమైన భోజనాన్ని ప్రతిరోజు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు



అన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రజలకు రు. 5/- రూపాయలకే పేద ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా నగరంలోని క్వారీ రోడ్ సెంటర్ నందు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోను, సుబ్రహ్మణ్యం మైదానం సెంటర్ నందు ఏర్పాటు చేసిన మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ లబ్ధిదారులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో పప్పుదినుసులు

# క్లస్టర్ త్వరలో ఆరంభం




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలం మాచవరం పప్పు దినుసుల క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ పరిశీలించారు. ఆగస్టు నెలాఖరు లోగా యంత్రాల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. మరో మూడు నెలల్లోగా క్లస్టర్ను వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయవరం మండలం మాచవరంలో నిర్మితమవుతున్న పప్పు దినుసుల క్లస్టర్ను (పల్సెస్ క్లస్టర్) జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయవరం మండలం మాచవరం లో రు 14.83 కోట్లతో మండల పరిసర ప్రాంతాలలోని చిన్న పప్పు దినుసుల మిల్లులు నడిపే వారు స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పివి) ఏర్పాటు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పప్పు దినుసుల క్లస్టర్ను నిర్మిస్తున్నారన్నారు. ఈ క్లస్టర్ నిర్మాణంలో 70 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా కాగా 10 శాతం ఎస్ పి వి వాటా అని తెలిపారు. మండల పరిసర ప్రాంతాలలో ఉన్న చిన్న చిన్న మిల్లులలో పప్పు దినుసులను ప్రాసెస్ చేసే సౌకర్యాలు లేకపోవడంతో నాణ్యతా ప్రమాణాలు లేక ఎగుమతులు తగ్గిపోయి వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జర్మన్ సాంకేతికతో నిర్మితమవుతున్న ఈ పప్పు దినుసుల క్లస్టర్ లో పప్పు దినుసులను శుభ్రపరచడం, పాలిష్ చేయడం ,వ్యర్థాలను తొలగించడం కలర్ గ్రేడింగ్ ప్యాకేజింగ్ వంటివి ఆటోమేటిక్గా జరిగిపోతాయన్నారు. ఈ పల్సర్ క్లస్టర్ అందుబాటులోకి వస్తే సుమారు 150 మంది చిన్న పప్పు దినుసుల మిల్లులు నిర్వహించేవారు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. వందమందికి పైగా ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఇప్పటికే షెడ్ నిర్మాణం, సివిల్ పనులు, యంత్రాల సరఫరా పూర్తయ్యాయని చెప్పారు. ఈ నెలాఖరులోగా యంత్రాలను ఏర్పాటు చేసి మూడు నెలల లోపు వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డీకే పీ ప్రసాద్, ఆర్డీవో సుధాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో

# వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి

**మా తల్లి నుండి ఈ సేవా దృక్పథం నేర్చుకున్నా**

**బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి తాతపూడి జయశ్రీ**

**హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లలకు పౌష్టికాహార పంపిణీ**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు గ్రామంలో గల బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో హెచ్ఐవి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ మా అమ్మ పద్మ 77వ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఆమె ఈ కార్యక్రమానికి నిర్వహించడానికి విరాళం ఇచ్చారని, ఆమె ఈ విరాళం ఇవ్వడంతో ఈ కార్యక్రమాన్ని ఈనెల ఆమె పేరు మీదుగా నిర్వహిస్తున్నామని ఆమెకు గల దాతృత్వ స్వభావంతోనే నేను ఆమె నుండి నేర్చుకున్న ఈ సేవ తత్వంతోనే ఈ సంస్థను స్థాపించడం జరిగిందని, ఆమెకు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకునేలా ఆ దేవుడు ఆమెని ఆశీర్వదించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహిస్తూ ఈ వ్యాధిగ్రస్తులకు తాము చేయగలిగినంత సహాయం చేస్తున్నామని మరింత మంది దాతలు ముందుకు వచ్చినట్లయితే మరింత ఎక్కువ మందికి సహాయం చేసే అవకాశం కలుగుతుందని కావున దాతలు ముందుకు వచ్చి ఈ పిల్లలకు సహాయం చేయాలనీ,మేము మరింత మంది దాతలు ఆమెను స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందించాలని జయశ్రీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఏ ఉదయ్ కిరణ్,వై ఆర్ జి ఆర్గనైజేషన్ చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్స్ భారతి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపాడులో రవాణా శాఖ రిటైర్డ్ ఉద్యోగి

# చిన్నారావుకి ఘన సన్మానం

**పత్రి రమణ ఆధ్వర్యంలో చిన్నారావు దంపతులకు పౌర సన్మానం**



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రవాణా శాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా విధి నిర్వహణలో అంకితభావంతో ఉత్తమ విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన అనంతరం మిద్దెం చిన్నారావుని చిరు సన్మానించుకోవడం ప్రత్తిపాడు గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని భవన నిర్మాణ కార్మిక నాయకులు పత్రి రమణ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో పత్రి రమణ ఆధ్వర్యంలో గానాల గంగాధర్ అధ్యక్షతన రవాణా శాఖ రిటైర్డ్ ఉద్యోగి మిద్దెం చిన్నారావు,లక్ష్మి దంపతులకు పలువురు శాలువాలు కప్పి పూలమాలలతో ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో ఆయన ద్వారా అనేక సేవలు పొందిన పలువురు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రి రమణ ఏర్పాటుచేసిన దుప్పట్లు చిన్నారావు,లక్ష్మీ దంపతుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ఉత్తమ సేవలు అందించడమే కాకుండా తన స్వగ్రామం ప్రత్తిపాడులో అనేక సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. చాట్ల పుష్పారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా ప్రజా ఆశీస్సులు మెండుగా ఉంటాయని చెప్పడంలో చిన్నారావుకి లభిస్తున్న ప్రజా ఆదరణే సాక్ష్యమన్నారు. సన్మాన గ్రహీత చిన్నారావు మాట్లాడుతూ సాధారణ కూలీగా జీవితం ప్రారంభించి,తల్లిదండ్రుల ఎనలేని కృషితో రవాణా శాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా పదవీ విరమణ చేసిన తనకు స్వాతంత్ర్య దినోత్సవం పర్వదినాన పత్రి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ గ్రామాల ప్రజలు చేసిన పౌర సన్మానం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. మీ పిల్లలు ఏ విషయంలో వెనుకబడిన తల్లిదండ్రులు మందలించకుండా వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉంటారడానికి తానే ఉదాహరణ అన్నారు. ఇకపై ప్రతిపాడులోనే ఉంటూ ప్రత్తిపాడు గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోగుల వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు,అప్పికొండ వీరబాబు, మదినే నూకరాజు,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ దేవాలయంలో


# ఆదిత్య వాలంటీర్ల సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఎ.వి.అప్పారావు రోడ్ లో ఉన్న మహాలక్ష్మి దేవాలయంలో ఆదిత్య డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు భక్తులకు తమ సహాయ సహకారాలు అందిస్తూ, వరుసలో భక్తులను పంపిస్తూ, వృద్ధులకు, బాలలకు చేయూతనిస్తూ తమ సేవలను అందించారు. అనంతరావు కోరిక మేరకు ఈ కార్యక్రమం జరిగింది. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు ఉండగా, మరో పి. ఓ డాక్టర్ బి హెచ్ వి రమాదేవి సహకరించారు. ఆధ్యాత్మిక సేవా స్ఫూర్తితో నున్న కళాశాల ఒక్క ఆదిత్య యేనని, దీనికి ముఖ్య కారకులు డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వర రావు సేవలు మరువలేమని, ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్, ఎస్. కె.ఎన్.రెహమాన్ లు, పి. ఓ లకు, వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.

## సుపరిపాలన అదక్షుడు



# అటల్ జీ చిరస్మరణీయుడు



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశాభివృద్ధి, సమాజ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన భారత మాజీ ప్రధాని, సుపరి పాలన దక్షుడు,భారత రత్న డాక్టర్ ఎ బి వాజపేయి వర్ధంతి సందర్భంగా ఈరోజు ఏలేశ్వరం మండలం సిరిపురం లో బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ,మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా జాతీయ రహదారులు నిర్మాణం,సాంకేతిక రంగం అభివృద్ధి,నిరుపేదలకు అంత్యోదయ అన్న యోజన పథకం అమలు, అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచానికి భారత్ శక్తిని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అటల్ జీ అని కొనియాడారు. అటల్ జీ స్ఫూర్తితో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేశాన్ని వికసిత భారత్ సంకల్పం తో సంక్షేమ, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోగుల అఖిల,భేరి గణేష్, అడబాల సాయి,పైడిసెట్టి శ్రీనివాస్,గిడియాల ప్రసన్న,కొల్లా మణికంఠ, చిట్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైపాల తాతాజీ

# జన్మదిన వేడుకలు

**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలంలో మాచవరం గ్రామానికి చెందిన ప్రముఖ స్థిరాస్తి వ్యాపారకుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు మైపాల తాతాజీ జన్మదిన వేడుకలు శుక్రవారం తాతాజీ అభిమానులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలో పలుచోట్ల మైపాల తాతాజీ ఫ్లెక్సీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నెల్లివారిపేట, హడ్‌లో కాలనీలో మైపాల తాతాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూల మాలలు వేసి, దుసాలువలతో ఘనంగా సన్మానం చేసి కేక్ కటింగ్ చేయించారు. బాణాసంచ కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో గణపతి రాఘవులు, యర్రం శెట్టి నాగేంద్ర, రావనం రాము, క్రాప భాస్కర్ రావు, దొండపూడి ప్రసాద్, ముమ్మిడివరపు చంటి, దిగుమర్తి చిట్టిబాబు, పెదపూడి బాలయ్య, దొండపూడి నవీన్, దొండపూడి యువరాజ్, దొండపూడి సిద్దు, ముమ్మిడివరపు కృష్ణ కాంత్, నేదునూరి రాజకుమార్, పెదపూడి మున్న, సత్తాల రాజేష్, సత్తాల నాగరాజు, జాన్ మార్క్, రమేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొండపూడి ప్రసాద్ ను యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ఆదిత్యలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



## డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు వందేమాతర గీతం ఆలాపన

## డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మువ్వన్నెల జాతీయ జెండా విష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు వందమంది ఎన్ఎస్-ఎస్ లీడర్ చరణ్ ఆదర్శ్ నాయకత్వంలో అతిథులను తమ టీం వాలంటీర్లతో, మార్చింగ్ చేస్తూ,అనేక విన్యాసాలతో విద్యార్థిని విద్యార్థులను అలరించుతూ తీసుకురావడం విశేషం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి .వి. ఎస్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుగా ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు వందేమాతర గీతం ఆలపించగా, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి పతాకావిష్కరణ చేశారు. తదుపరి డా.బి హెచ్.వి. రమాదేవి తెలుగులో ప్రతిజ్ఞ చెప్పారు.ఈ కార్యక్రమానికి ప్రయోక్త గా డాక్టర్ బి హెచ్. వి .రమాదేవి నిర్వహించగా, డాక్టర్ సోను దుర్గాప్రసాద్ గాన, నృత్య రూపకల్పన ,సంగీత వాద్య సహకారాన్ని అందించారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.. మహేశ్వరి, దేశభక్తి నృత్యాలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ఫణి కుమార్, కాంపిటేటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కె .ఎన్ రెహమాన్, మేనేజ్ మెంట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ,యానిమేషన్ ప్రిన్స్ పాల్ చంద్రశేఖర్లు పాల్గొన్నారు. ఆదిత్య విద్యార్థులు దేశభక్తి గీతాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతోనూ అలరించారు. హరిప్రియ శాస్త్రీయ నృత్యంలో చక్కని భావనలు వ్యక్తీకరించడం పలువురను ఆకర్షించింది. జ్యోతిర్మయి నృత్యం, ఇంకా శాస్త్రీయ భక్తి నృత్యం, రంగీలా పాటకు నృత్యం, జయహో అనే పలు నృత్యాలు చూపరులను ఆకర్షించాయి. రీమిక్స్ నృత్యం. చేసిన విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో చేశారు. కార్యక్రమం లో ప్రవీణ్, వంశీ,ఆకాష్, గాయత్రి, రేణుక తదితర విద్యార్థులు ఎందరో త్యాగధనుల చేసిన పోరాట ఫలమును మనం అనుభవిస్తున్నామని తెలియజేశారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ చరిత్రను ఎందరో మహనీయుల యొక్క ఉద్యమ స్ఫూర్తిని, గాంధీజీ ,నేతాజీ, చాచాజీల కన్న కలలను నిజం చేయాల్సిన బాధ్యత విద్యార్థులదేనని, ఏడాదికి ఈ రెండు పండుగలు వస్తాయని, విద్యార్థులకు దేశభక్తి చాలా అవసరమని స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఝాన్సీ లక్ష్మీబాయి అల్లూరి సీతారామరాజు కొందరు అతివాదులు, మితవాదుల యొక్క చరిత్రను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తనను మార్చింగు చేస్తూ వేదిక మీదకు తీసుకువచ్చిన ఆదిత్య వాలంటీర్లను చూసి ఆదిత్య విద్యార్థులు రిపబ్లిక్ డే కు 20 మంది ఎంపిక అయ్యి ఢిల్లీ లో మార్చింగ్ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ విద్యార్థుల్లో ఉన్న సృజనని ప్రోత్సహిస్తూ పాల్గొన్న వారికి బహుమతులు అందించడం విశేషం. కార్యక్రమంలో దేశానికి వెన్నెముక లాంటి రైతు ఎంత ముఖ్యమో యువకులు అంత ముఖ్యమని సిహెచ్ ఫణి కుమార్ అనేక నృత్య కార్యక్రమాలతో, పాటలతో, మార్చింగులతో అలరించడం విద్యార్థులను అభినందించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఇంత సంతోషంగా ఉన్నామంటే అది ఎందరో నాయకుల యొక్క పోరాట ఫలితమేనని విద్యార్థులు చదువు ఒక్కటే కాకుండా జీవితానికి కావలసిన అన్ని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఎస్ . కె.ఎన్.రెహమాన్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని పడి,పన్నెండు ఉద్యోగాలకు మించి ఎంపికై తమ విద్యా సంస్థ కీర్తిస్తున్నారని తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ విద్యార్థిని రేణుక తన ఉపన్యాసంలో చక్కని విషయాలు తెలియజేసినందుకు తమ ఆనందం వ్యక్తం చేశారు., తమ కళాశాలకు చెందిన మేడం శ్రావ్యంగా భారతమాత గురించి పాట ఆలపించగా అభినందించారు. రామకృష్ణ విద్యార్థులందరినీ కూడా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరేడ్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సిహెచ్ ఫణికుమార్, డాక్టర్ బిహెచ్.వి. రమాదేవి, డాక్టర్ జి వి. ఎస్ .నాగేశ్వరరావు, ఎస్.కె.ఎన్ రెహమాన్, శ్రీనివాసరెడ్డి చంద్రశేఖర్లు మెడల్స్ బహూకరించారు. ఎన్.ఎస్.ఎస్ .లీడర్స్ చరణ్ ,ఆదర్శ్ లకు ప్రత్యేక బహుమతులు ప్రకటించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న అందరికీ వారిలో సృజనాత్మకత పెంపొందించుటయే తన లక్ష్యమని బహుమతులు ఇచ్చారు అనంతరం అది ఇచ్చే డిగ్రీ కళాశాల మరియు మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆయన ఈ సందర్భంగా శాలువా జ్ఞాపకలతో, సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఆనంద్, ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థినీ,విద్యార్థులందరికీ. మిఠాయిలు పంచగా, జనగణమనతో కార్యక్రమం ముగిసింది.

---

### కోల్ కత్త జూనియర్ వైద్యురాలు అత్యాచారం కేసును

# నిష్పక్షపాతంగా విచారణ చేయాలి

## అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కోల్ కత్త లోని అర్జికార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలు పై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. ఇతర పోస్ట్ మార్టం రిపోర్టు ఆధారంగా ఈ అత్యాచారం హత్యలో మరొకరు కాకుండా ఉన్నట్టు రిపోర్ట్ ఆధారంగా తెలుస్తుంది. కావున కోల్ కత్త లో జూనియర్ వైద్యురాలు అత్యాచారం కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. దోషులను కఠినంగా శిక్షించాలని అదనంగా దేశంలో ఎక్కడా కూడా విద్యార్థులకు, మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఇవాళ పాలకవర్గాలు ప్రతినిధి ఎం.ఎన్.సి. కంపెనీలకు రక్షణ కల్పించినంతగా దేశంలోని విద్యార్థులకు, మహిళలకు రక్షణ ఇవ్వడంలో విఫలమైంది.ఇప్పటికైనా పాలకులు డిమాండ్లకు,ఎం.ఎన్.సిల పల్లకి మోయకుండా పాలన సాగించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.భాను ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, రాజ మండ్రి పట్టణ కార్యదర్శి దినేష్ కుమార్, దర్నేశ్, రోహిత్, జ్యోతి, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి




**రాజమహేంద్ర వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం స్వతంత్ర సమర యోధులు సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని పురస్కరించుకొని రాజమహేంద్ర వరం వై జంక్షన్లో ఆయన విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి, బెజవాడ రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి.కె మాట్లాడుతూ గౌతు లచ్చన్న లాంటి నిస్వార్థ పూరిత వ్యక్తులు స్వాతంత్ర్యం గురించి పోరాడబట్టే మన భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని చెబుతూ మనమందరం ఆయన అడుగుజాడల్లో నడిచి మన సమాజాన్ని సరైన మార్గంలో పెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా టి.కె అన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ గౌతు లచ్చన్న అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

---

# పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు

## నిరాశ్రయులతో కలిసి భోజనం చేసిన గన్ని కృష్ణ





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ఆశయాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్లను పున ప్రారంభించడం పట్ల పేదల్లో ఆనందం పెల్లుబుక్కుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఈరోజు ప్రారంభమైన అన్న క్యాంటీన్ ను మధ్యాహ్నం భోజన సమయంలో గన్ని కృష్ణ సందర్శించారు. పేదలకు, నిరాశ్రయులకు బాటసారులకు ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో తొలిరోజు ఏ విధంగా భోజనాన్ని అందిస్తున్నారో చూసి ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన కూడా నిరాశ్రయులతో కలిసి భోజనం చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారనడానికి అన్నా క్యాంటీన్ల ప్రారంభమే ఒక నిదర్శనం అన్నారు. చాలా రుచికరంగా, నాణ్యంగా భోజనం ఉందని పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్టీఆర్ ఆశయాన్ని అమలపరచాలన్న లక్ష్యంతో ఆనాడు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల కడుపు కొడుతూ అన్న క్యాంటీన్లను మూసివేయడం దారుణం అన్నారు. తాము అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్లను తెరుస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించి నిరాశ్రయులు, పేదలు, బాటసారుల ఆకలిని తీరుస్తున్నారని కొనియాడారు. అయితే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు మరెవరైనా వారి ఇళ్లల్లో జరిగే శుభకార్యాలను పురస్కరించుకొని పేదలకు పట్టెడన్నం పెట్టాలని ఆలోచన కలిగి ఉంటే విరాళాలుగా అన్నా క్యాంటీన్లకు అందించవచ్చని సూచించారు. ఈరోజు మార్ని ఈశ్వరి అనే ఒక బాలిక తన పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్లో మధ్యాహ్న భోజనం నిమిత్తం విరాళం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఈశ్వరికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు మరుకుర్తి రవి యాదవ్,సంసాని ప్రసాద్, హరి బెనర్జీ, షేక్ మదీనా, అజ్జరపు రమేష్, కవులూరి వెంకట్రావు, మోత నాగమణి తదితరులు పాల్గొన్నారు.

---

# మండపేటలో అన్న క్యాంటీన్ ఆరంభం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఐదు రూపాయలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం, సాయంత్రం భోజనం ఇస్తారని చెప్పారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ తో కలిసి ఎమ్మెల్యే దీన్ని ప్రారంభించారు. మండపేట ఏడిద రోడ్ లోని హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ భవనాన్ని ఆరంభించిన అనంతరం ఎమ్మెల్యే , ఎంపీలు స్వయంగా అక్కడ అందరికీ టిఫిన్ వడ్డించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు తొలి రోజు టిఫిన్లు తిని రుచి చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వాడి ఆకలిని తీర్చడానికి 2014 నుండి 19 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని చెప్పారు. ఆ తరువాత 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కక్షగట్టి దుర్మార్గంగా ఈ క్యాంటీన్లను మూయించి వేశారని విమర్శించారు. పేదవాడికి ఐదు రూపాయలకే కడుపు నిండా భోజనం తినకుండా చేశారని మండిపడ్డారు. పేదవాడికి కూడు, గుడు, గుడ్డ కల్పించాలన్న ఉద్దేశంతోనే ఆనాడు అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆ సంకల్పంతోనే తిరిగి అన్న క్యాంటీన్లను పున ప్రారంభించమన్నారు. ప్రస్తుతం ప్రతిరోజు మండపేట క్యాంటీన్లో 500 మందికి ఇక్కడ భోజనం టిఫిన్లు వడ్డిస్తామని చెప్పారు. క్యాంటీన్ లో ఏవైనా సమస్యలు ఉండి తెలియజేస్తే వాటిని తాను పరిష్కరిస్తానని అన్నారు. ఎంపీ హరీష్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ క్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టిడిపి నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి, వాకచర్ల గుప్తా, యరగతపు బాబ్జి, గడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

---

### సర్దార్ గౌతు లచ్చన్న పోరాట పటిమ

# స్ఫూర్తిదాయకం

## సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి అర్పించిన డాక్టర్ గూడూరి

## వై జంక్షన్‌లో సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి



**రాజమండ్రి, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధులు సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని పురస్కరించుకుని రాజమండ్రి పార్లమెంటరీ నియోజ కవర్గం వైఎస్ ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఘన నివాళి అర్పించారు. స్థానిక వై జంక్షన్ వద్ద శుక్రవారం సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు నివాళి తెలుపుతూ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, అటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న పోరాట పటిమ స్ఫూర్తి దాయకమని అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జాతిని జాగృతి పరిచి సంఘీయుల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. స్వాతంత్ర సమర యోధులుగా జాతిని ఏకతాటిపైకి తెచ్చి సామాజిక అభివృద్ధికి కృషిచేసారన్నారు. సర్దార్ సమాజానికి చేసిన సేవలను శ్లాఘిస్తూ ఘన నివాళి అర్పించారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, శ్రీశైన, యాత సంక్షేమ సంఘం, విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నేతలు, సంఘీయులు హాజరై నివాళి అర్పించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశ రావు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఉభయ రాష్ట్రాల బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షులు మార్గాని నాగేశ్వరరావు, చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ కమిటీ సభ్యులు సోము వీర్రాజు,టిడిపి రాష్ట్ర నాయకులు గన్ని కృష్ణ, విగ్రహావిష్కరణ కమిటీ గౌరవ అధ్యక్షులు బుడ్డిగ శ్రీను, గౌడ శెట్టి బలిజ ఈడిగ శ్రీశైన యాత సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డి రాజు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రవి, రెడ్డి మణి, మార్గాని చంటిబాబు, కొండేటి భీమారావు, గేడి అన్నపూర్ణ రాజు, బొల్లా శ్రీను, సూరంపూడి శ్రీహరి, గుత్తుల రామచంద్రరావు తదితరులు హాజరై ఘన నివాళి అర్పించారు.

---

### మెరుగైన వైద్యసేవలు

# అందించేలా కృషి చేస్తాం

## హాస్పిటల్ నూతన కమిటీ సభ్యులు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తామని, హాస్పిటల్ లో ఏవైనా లోపాలు ఉంటే అధికారులు దృష్టికి, తమ నాయకుని దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కార మార్గాలు చూస్తామని హాస్పిటల్ నూతన కమిటీ సభ్యులు కొత్తల విర వెంకట రామ కిషోర్, అనూప్ జైన్, గుత్తుల సత్యనారాయణ విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి యొక్క సామర్థ్యాన్ని మెరుగుపర్చడానికి కూటమి అదర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం కమిటీ సభ్యులుగా మమ్మల్ని నియమించిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కుంటా మని, అవసరమైన మందులు, పరికరాలు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఆసుపత్రిలో ఉన్న సదుపాయాలను పరిశీలించి, కొత్త పరికరాలు, బెడ్స్, ఇతర సదుపాయాలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ప్రతిస్పందనను సేకరించి, వాటిని ఆధారంగా మెరుగుదల చర్యలు చేపడతామని, రోగుల సమస్యలు, అభ్యర్థనలను పరిశీలించి, తక్షణం పరిష్కరించ డానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు రాజమండ్రి నగర శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి అలివేలు, రూరల్ జనసేన సెక్రటరీ కె.విశ్వనాథం 24వార్డ్ ఇంచార్జి ,తుల్లి పద్మ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

### రాయవరం నూతన ఎస్సైగా బుజ్జిబాబు

## బాధ్యతల స్వీకరణ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాయవరం పోలీసుస్టేషన సబ్ ఇన్సపెక్టర్‌గా పి. బుజ్జిబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభా కాంక్షలు తెలిపారు.

### కోరుకొండ ఎంపీడీవోగా

## నరేష్ కుమార్ బాధ్యతలు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ మండల అభివృద్ధి అధికారిగా పిఎస్ నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. అనంతరం శుక్రవారం కోరుకొండ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. నరేష్ కుమార్కు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల సెక్రటరీలు తదితరులు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## ధర్మం న్యాయం గెలిచింది

### జేసియస్ ఇంచార్జీ యరమాటి వెంకన్నబాబు హర్షవ్యక్తం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ స్థానిక సంస్థల ఏంఎల్‌సి ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హృదయ పూర్వక అభినందనలు తెలిపిన మండపేట జేసియస్ ఇంచార్జి యరమాటి వెంకన్నబాబు. విశాఖపట్నంలో వైఎస్ఆర్సీపీ కేడర్ అంతా ఒక్కటై నిలిచి విజయానికి పునాది వేసింది భవిష్యత్తులో ఇదే ఐక్య మత్యంతో ఇదే స్ఫూర్తితో కొనసాగుతూ ముందుకు సాగాలని అధిష్టానం పిలుపునిచ్చే అన్ని ప్రజా పోరాట కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఐకమత్యంగా ఉన్నాం కాబట్టి అధికార తెలుగుదేశం పార్టీ మెడలు వంచక తప్పలేదు ధర్మం న్యాయం గెలిచింది సంఖ్యాబలం లేనప్పటికి పోటీ పెట్టాలనే ఆలోచన రావడం ప్రలోభాలుకు తెరలేపడం వంటిది అలాంటి ఆలోచనని త్రిప్పి కొట్టిన వైసిపి అధిష్టాన వర్గానికి అధినాయకుడికి బొత్స సత్యనారాయణకు జేసియస్ ఇంచార్జి యరమాటి వెంకన్నబాబు హర్షవ్యక్తం తెలిపారు.

### జక్కంపూడి ఆధ్వర్యంలో దుర్గమ్మకు

## ప్రత్యేక పూజలు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా శ్రీరంగపట్నం శ్రీ కనకదుర్గమ్మ ప్రసిద్ధి చెందారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సి.జి.సి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మకు జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజయలక్ష్మికి శాలువ కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ శ్రావణమాసంలో శుక్రవారం రోజు అమ్మవారిని దర్శించుకుంటే సర్వ శుభాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి అప్పలస్వామి,సూరిశెట్టి కుటుంబ రావు, తనకాల నూకరాజు, తనకాల ప్రసాద్,రాము,ఆలయ కమిటీ వ్యవస్థాపకుడు సూర్యనారాయణ, రమణ, గన్నిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్ పునః ప్రారంభం



### పేదవాని ఆకలి తీర్చేందుకు పట్టేడు అన్నం పెట్టాలని ఆలోచనతోనే అన్నా క్యాంటీన్

### రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** పేద ప్రజల ఆకలి తీర్చేందుకు పట్టెడు అన్నం పెట్టాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా పునఃప్రారంభించు కుంటున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలో గణేష్ చౌక్ నందు అన్నా క్యాంటీన్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ స్థానిక నాయకులు అధికారులతో కలిసి అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభిస్తున్న అన్నా క్యాంటీన్లను నిడదవోలు పట్టణంలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పేద ప్రజలకు పట్టెడు అన్నం పెట్టాలనే ఆలోచనతో వారికి అందుబాటులో ఉన్న ధరతో అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ దిశగా నేడు అన్నా క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా పునః ప్రారంభించుకుంటున్నా మన్నారు. 2014-2019 కాలంలో అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారని, రు. 5 రూపాయలకే భోజనం రు. 5 రూపాయలకే అల్పాహారం అందించడం జరిగిందని దీనివలన కోట్లాదిమంది లబ్ధిదారులు ఎంతో ప్రయోజనం పొందారని తెలిపారు. గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద ప్రజలకు భరోసా కల్పిస్తూ వారికి అండగా నిలబడ తామని స్పష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని అందులో భాగం గానే నేడు అన్న క్యాంటీన్ పునఃప్రారంభించుకుంటున్న మన్నారు. గత ప్రభుత్వ కాలంలో రు. 2వేల రూపాయలు పెన్షన్ రు. 3 వేల్ చేయడానికి ఐదు సంవత్సరాలు కాలం పట్టిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వ హామీ ఇచ్చిన అనతి కాలంలోనే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్ధిదారులకు రు. 4 వేల రూపాయలు అందించటంతో పాటు గత ఏప్రిల్ నుంచి జూన్ మాసం వరకు వెయ్యి రూపాయలు ఏరియర్స్ రు.3వేల రూపాయలను కలుపుకొని మొత్తం 7వేల రూపాయలను లబ్ధిదారులకు జూలై మాసంలో అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. దివ్యాంగులకు రు. 15 వేల రూపాయలు, రైతులకు గత ప్రభుత్వ బకాయిలను రు. 1600 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందన్నారు. అదేవిధంగా కందిపప్పు బియ్యం వంటి నిత్యవసర వస్తువులకు ప్రజలకు అందుబాటు ధరల్లోనికి తీసుకువచ్చి సంక్షేమ కార్యక్రమాలను ఒకవైపు, అభివృద్ధి కార్యక్రమాలను మరొకవైపు చేపట్టి అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మన్ననలను పొందుతుందన్నారు. అన్నపూర్ణగా పేరుందిన డొక్కా సీతమ్మ పేరును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, అధికారికంగా డొక్కా సీతమ్మ పేరును...డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి పెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నాయకులు పేదవాని ఆకలి ఏ మాత్రం పట్టించుకోకుండా విమర్శించారే తప్ప, ఏమి చేయలేదని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ పేద ప్రజలకు కిలో బియ్యం రు.2 రూపాయలకే అందించారని దానిని స్ఫూర్తిగా తీసుకొని నేడు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనార్థం అన్నా క్యాంటీన్లను ప్రవేశపెట్టామన్నారు. వధాన్యులు వితరణసీలులు దాతృత్వంతో అన్నా క్యాంటీన్లకు విరాళాలను అందించేందుకు ప్రత్యేకమైన ఫోన్ నెంబర్ ను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. దాతలు ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ పే,గూగుల్ పే, డిజిటల్ రూపంలో తమ విరాళాలు అందించి మానవసేవే మాధవ సేవ అనే విధంగా పేద ప్రజలకు ప్రయోజనం కల్పించేందుకు తమ వంతు సహకారాన్ని అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ బి.రాంభూపాల్ రెడ్డి, ఆర్. ఓ, వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు రంగా రమేష్, నీలం రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 78వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రియదర్శిని

## బాలవిహార్‌లో దేశభక్తి వేడుకలు



**కొత్తపేట, విశ్వంవాయిస్ :** ప్రియదర్శినీ బాలవిహార్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ పతాకావిష్కరణ చేసారు. ఉపాధ్యాయినులు మూర్తి, ఇందు, రమ్య, సూర్యకుమారి భరతమాత చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలనం చేసారు. 8,9,10 తరగతుల బాలురు పలువురు స్వాతంత్ర్యోద్యమ నాయకులను గుర్తుచేస్తూ ప్రసంగించిన తీరు ఎంతో ఘనంగా ఉంది. గోపాల కృష్ణ గోఖలే, దాదాబాయి నౌరోజి, మదన్ మోహన్ మాలవ్యా, బాల గంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ, సుభాష్ చంద్ర బోస్, రాణీ రుద్రమ దేవి,భగత్ సింగ్, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగుర్,సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ, తదితరులను గురించి వీరు ఎంతో స్ఫూర్తిమంతంగా వివరించడం జరిగింది 10వతరగతి బాలికలు పాడిన హైలెస్సా జానపద గీతము, 9వ తరగతి బాలికలు పాడిన వేదాలకు నిలయంగా ఈ ఆమని దేశభక్తి గీతము, తేరే మిట్టీ గీతానికి చేసిన దేశభక్తి నృత్యము, ఎంతగానో అలరించాయి. 8వ తరగతి విద్యార్థులు ఏడు కొండలు చేసిన అల్లూరి సీతారామరాజు ఏకపాత్ర, అభిర్వై చేసిన దేశభక్తి పూరిత ప్రసంగం ఆహూతులను ఉత్తేజితులను చేసాయి. బాలురు పాడిన మన జాతీయ పతాకము గనరా గీతము, బాలికలు పాడిన నేను నాదేశం గీతము పిల్లలలో ఎంతో దేశభక్తిని నింపాయి. 7వ తరగతి బాలబాలికలు పాడిన జయము జయము భరతమాత గీతము, కల్కి వేసిన అల్లూరి వేషము, 6వ తరగతి బాలికలు చేసిన వందేమాతరం బృంద నృత్యము,కొబ్బరాకు నీడలో గోదారి ఒడిలో జానపద బృంద గీతము,అనురాగ్ పాడిన తేరే మిట్టీ మే మిల్ జావాన్ హిందీ దేశభక్తి గీతము, నాగవైష్ణవి పాడిన ఆవో బచ్చే తుమే దిఖాయే హిందీ దేశభక్తి గీతము, 5వ తరగతి బాలబాలికలు పాడిన అంతా ఒకటే మనమంతా దేశభక్తి గీతము, 3వ తరగతి బాలబాలికలు పాడిన రివ్వు రివ్వు న సాగిపోవు రంగురంగుల జండా గీతము అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. 4వ తరగతి విద్యార్థిని వేసిన భరతమాత వేషము,1వతరగతి విద్యార్థి వేసిన పోలీసు వేషము చూడ ముచ్చటగా ఉన్నాయి. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా దేశభక్తితో పాల్గొన్నారు. చిన్నారులకు స్వీట్స్ పంచడంతో కార్యక్రమాలు ముగిసాయి అని ప్రియదర్శిని బాలవిహార్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్ తెలియజేశారు.

## సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

### గౌతు లచ్చన్న చిరస్మరణీయులు.. ఆయన సేవలు నిరుపమానం

### గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, యాత, శ్రీ శయన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు బుడ్డిగ శ్రీనివాసరావు, సంఘ సభ్యులు ఘన నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు కృషి చేయాలని రాజమహేంద్ర వరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శుక్రవారం సర్దార్ గౌతు లచ్చన్న 115 వ జయంతి సందర్భంగా స్థానిక వై జంక్షన్ వద్ద గల లచ్చన్న నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతికి లచ్చన్న చేసిన ప్రజా పోరాటాలు స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఆయన ఆశయాలు సాధన చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. గౌడ, శెట్టి బలిజ, శ్రీ శయన, యాత, ఈడిగ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ,శెట్టి బలిజ,ఈడిగ, శ్రీ శయన, యాత సంఘం గౌరవాధ్యక్షులు బుడ్డిగ శ్రీనివాస రావు, సంఘ అధ్యక్షులు రెడ్డి రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి మణేశ్వర రావు,సంఘ సభ్యులు పిన్నింటి ఏక బాబు, డాక్టర్ అనసూరి పద్మలత,గెద్దాడ హరిబాబు, గేడి అన్నపూర్ణ రాజు,బుడ్డిగ రవి, బుడ్డిగ రాధాకృష్ణ, టేకుమూడి బదరీ నాథ్, బాబు, బొల్లా శ్రీనివాస్, శీలం గోవింద్, గుత్తుల రామ చంద్రరావు, ముసిని వెంకటేశ్వరరావు, వంకా మల్లి బాబు, కొప్పి శెట్టి శ్రీనివాస్, కడియాల వర బాబు, పాల్గొని లచ్చన్నకు నివాళులు అర్పించారు. కాగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గన్ని కృష్ణ, ఎర్రా వేణు గోపాల రాయుడు, సత్యం బాబు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



### కైలాస భూమికి వేళ్లే మార్గానికి సిమెంట్ రోడ్డుకు

## నిధులు మంజూరు

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు, ఎంపీ హరీష్



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కొత్తపేట గ్రామంలోని కేదార్లంక ఆర్ అండ్ బీ రోడ్డు నుండి కైలాస భూమికి వేళ్లే మార్గానికి నూతన సిమెంట్ రోడ్డుకు నిధులు మంజూరు కావడం ఈరోజు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎంపీ హరీష్ మాధూర్ నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,ఆకుల రామకృష్ణ, నంబూరి రెడ్డియ్య,ధరణాల రామకృష్ణ,చిలువూరి సతీష్ రాజు,చింతం కృష్ణ,బండారు బుల్లితాత ,యాళ్లమెల్లి జగన్ మోహన్, పల్లి శాంతి కుమారి, చోడపనీడి భాస్కరరావు,బీర ఇస్సాక్,కముజు వెంకటేశ్వరావు,రెడ్డి రామకృష్ణ, అద్దంకి చంటి బాబు,వీళ్ళ మారుతీ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఏబిసిడి వర్గీకరణ సాధించిన రోజు నిజమైన


## స్వాతంత్ర్యం సాధిద్దాం

### క్లస్టర్ ఇంచార్జ్ కామిని భాస్కర్ చౌదరి





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని బొమ్మూరు అరుంధతిపేట లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొమ్మూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ కామిని భాస్కర్ చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. భాస్కర్ చౌదరి మాట్లాడుతూ నిజంగా నేడు స్వతంత్రం దినోత్సవం కానీ ఎమ్మార్పీఎస్ అనే ప్రతి బిడ్డకి మంద కృష్ణ మాదిగ, ఏబిసిడి వర్గీకరణ సాధించిన రోజునే మీకు నిజమైన స్వతంత్రం వచ్చిందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మహిళా కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్ల తనుజ, బొమ్మూరు మాజీ సర్పంచ్ మత్యేటి శివ సత్య ప్రసాద్, తెలుగుదేశం పార్టీ ,జిల్లా ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్,దేవరపల్లి అనిల్ కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు భీమరశెట్టి రమేష్, బొమ్మూరు జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ సునీల్ కుమార్, అనంతపురం గోపి,యార్లగడ్డ సతీష్,అనంతవరుపు యేసురాజు, బోర మారేష్, బాధంపూడి చిట్టిరాజు, పలివెల సత్యనారాయణ,మరడాపు చిన్న బిజెపి రాంబాబు, పార్టీ సభ్యులు అరుంధతి పేట పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గాజుల గౌరి దేవిగా... వేపచెట్టు కనకదుర్గమ్మ

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వేలాది గాజులతో విశేష అలంకరణ అమ్మవారిని దర్శించేందుకు పోటెత్తిన భక్తులు వరలక్ష్మి వ్రత మహోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం కల్వకొలను వీధిలో వేంచేసి ఉన్న వేపచెట్టు కనకదుర్గమ్మ వారికి వేలాది గాజులతో గాజుల గౌరి దేవిగా విశేష అలంకరణ చేశారు. జర్నలిస్ట్ పిండి శేషు, దీపికదేవి దంపతులు సమకూర్చిన సుమారు 50 వేల పైగా గాజులతో అమ్మవారిని శుక్రవారం రోజు శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగానే జగన్మాతకు గాజుల్నే పట్టుచీరగా కట్టి, రత్నాల నగలుగా పెట్టి, పూలహారాలుగా వేసి, వాటినే ప్రసాదంగానూ పంచుతున్నారు. భక్తులు సైతం ఆ పరాశక్తికి దర్శించి చిట్టి గాజుల దండల్ని పూలమాలలుగా వేస్తూ కానుకలుగా సమర్పిస్తున్నారు. ఈ అమ్మవారిని దర్శించేందుకు భక్తులు, మహిళలు పోటెత్తారు.


## మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా
# బాధ్యతలు చేపట్టిన ఎం. భారతి






**పి. గన్నవరం విశ్వంవాయిస్ న్యూస్ :** పి గన్నవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం. భారతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పామర్రు నుండి ఆమె బదిలీపై పి.గన్నవరం మండల పరిషత్ అధికారిగా వచ్చారు. గతంలో ఆమె పి. గన్నవరం ఎంపీడీవో గా పని చేశారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఆమె పి గన్నవరం కు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె పి.గన్నవరం లోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## తంగేళ్ల ఉదయ్‌ని
# కలిసిన యువకులు



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్వగృహంలో రామచంద్రపురం మండలం మలపాడు గ్రామ యూత్ యువజన నాయకులు నామాడి స్వామి నరేష్ కుమార్, ఆదివారపుపేట గ్రామానికి చెందిన కొండా ఉమా మహేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇరువురు మాట్లాటాడుతూ రానున్న రోజులలో పార్టీ బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తాం అని అన్నారు. అనంతరం ఎంపి అభినందించారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన
# మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా రోగులతో మాట్లాడి వారికి ప్రభుత్వ వైద్యం సక్రమంగా అందుతుందో లేదో అని ఆరా తీశారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను కూడా మరింత మెరుగుపరిచేలా చూడాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ప్రవీణ్,జనసేన పార్టీ ఇంచార్జ్ పోలీస్ చంద్రశేఖర్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ బంద్‌కి పిలుపు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఈదరపల్లి దగ్గర డాబాగార్డెన్ లో మాలమహానాడు జేఏసీ సభ్యులు సమావేశం జరిగింది. ఆగష్టు 1 న సుప్రీంకోర్టు వర్గీకరణ చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకస్తూ ఈ నెల 21న బుధవారం నాడు భారత్ బంద్ కి దేశంలోని వివిధ ప్రజాసంఘాలు దళితసంఘాలు మాలమహానాడు సంయుక్తంగా పిలుపునిచ్చారు. కావున 21 న చేపట్టే బంద్ కి అన్ని వర్గాలవారు ఛాంబర్ అఫ్ కామర్స్ వారు విద్యాసంస్థలు అన్నిరకాల దుకాణదారులు అన్ని రకాల వాహనయూనియన్స్ వారు మరియు అన్ని ప్రభుత్వరంగ సంస్థలు సహకరించి వర్గీకరణ జరగకుండా మేము చేపట్టే మా ఉద్యమానికి సహకరిస్తారని కోరుకుంటున్నాము. ఈ సమావేశంలో పండు అశోక్ కుమార్, ఏం ఏ కే భీమరావు, జగడం సత్యనారాయణ జల్లి శ్రీనివాసరావు ఉంద్రు బాబ్జి చీకురుమిల్లి కిరణ్ కుమార్ పెయ్యిల పరశురాముడు పోతుల నాగరాజు నాతి శ్రీనివాస్ నక్కా సంపత్ కుమార్ కుంచే బాబులు బొంతు రమణ గెల్లా రాజేంద్ర ఉబ్బన శ్రీను మోకా శ్రీను ఉటాల వెంకటేష్ సాధనల శ్రీను మెండి డేవిడ్ పోతూముడి రవికుమార్ పొలామూరి మాణిక్యాలరావు బొంతు రాజేంద్ర జర్జ జక్కల ప్రసాద్ మేఘరాజు ముత్తాబత్తుల రాంబాబు ములపర్తి కాశీ మెండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 6 అన్న క్యాంటీన్లు

**ప్రభుత్వ ఆసుపత్రులు పాఠశాలలకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా**

**ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆహారాన్ని సరఫరా చేసేందుకు చర్యలు : కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం పొడగట్లపల్లి అన్నా క్షేత్రలో ముడి సరుకులు ఆహారం నాణ్యత, వంట గదుల పరిశుభ్రత ను పరిశీలించిన కలెక్టర్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు పాఠశాలలకు నాణ్యమైన ఆహారాన్ని పొడగట్లపల్లి అన్నాక్షేత్రా నుంచి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం రావులపాలెం మండలం పొడగట్లపల్లి లో హరే కృష్ణ ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్షేత్రాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సందర్శించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 6 అన్న క్యాంటీన్లకు రావులపాలెం మండలం పొడగట్లపల్లి లోని హరే కృష్ణ ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్షేత్రా నుంచి ఆహారం సరఫరా చేస్తున్నారు. ఇక్కడ నుంచి సరఫరా చేస్తున్న ఆహారం,ముడి సరుకుల నాణ్యత,వంట గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రపురం మండపేట పట్టణాలలో పునః ప్రారంభమైన అన్నా క్యాంటీన్లకు పొడగట్లపల్లి అన్న క్షేత్రం నుంచే ఆహారం సరఫరా అవుతుందని ఆహారం ముడి సరుకుల నాణ్యత, వంట గదుల శుభ్రత తదితర అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ అన్న క్షేత్రా నుంచి ప్రభుత్వ కార్యక్రమాలకు,ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆహారాన్ని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ అన్నాక్షేత్రా నుంచి ఒక రోజుకు ఎంతమందికి ఆహారం సరఫరా చేయవచ్చునో అని ఆ సంస్థ జనరల్ మేనేజర్ రోజుకు 30 వేల మందికి ఆహారం సరఫరా చేయగల సామర్థ్యం ఉన్న కిచెన్ అందుబాటులో ఉందని మేనేజర్ తెలిపారు. త్వరలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు పాఠశాలలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని పొడగట్లపల్లి అన్నా క్షేత్రా నుంచి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణ ఉద్యమం జోన్ వన్ జనరల్ మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్, రావులపాలెం తాసిల్దార్ ముక్తేశ్వరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి అభివృద్ధి మనందరి బాధ్యత

**వాడపల్లిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉంది**

**కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు**







**కొత్తపేట, ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా ప్రఖ్యాతి గాంచిన వాడపల్లి ఆలయాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్,కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావులు వ్యాఖ్యానించారు. వారు ఇరువురు శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, పవిత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన అర్చక స్వాముల క్వాటర్స్, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులను అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్,కొత్తపేట శాసనసభ్యులు సత్యానందరావు లు ప్రారంభించారు. గ్రామంలోని ఏటి గట్టు వద్ద లోల్ల వరకు నిర్మిస్తున్న రహదారికి శంకుస్థాపన చేసి,శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఎందరో భక్తులు స్వామి వారి మీద అచంచల విశ్వాసంతో వాడపల్లి వచ్చి ఏడు శనివారాల మొక్కులు చెల్లించుకుంటున్నారని అన్నారు. తిరుమల తరువాత కోనసీమ తిరుపతిగా వాడపల్లి అంతటి ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్రం మీద ఉండాలన్నారు. వాడపల్లి ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో వాడపల్లిని ఐకానిక్ ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆకుల రామకృష్ణ,ముదునూరి వెంకటరాజు,కాయల జగన్నాధం,కరుటూరి నరసింహారావు,గుత్తుల పట్టాభి,చిలువూరి సతీష్ రాజు,ధరణాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో అంగరంగ వైభోగంగా
# అభిరుచిలతో అన్నా కేంటిన్ ఆరంభం

**నిరుపేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం**

***అన్న క్యాంటీన్లో పూటకి ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాయంత్రం నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అన్న క్యాంటీన్లలో ఎవరైనా వచ్చి తినొచ్చు***

***ఎంతమందికైనా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం ముఖ్యధితులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, కొనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్***







**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం నిరుపేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం లోని పాత బస్టాండు సెంటర్ వద్ద అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి మంత్రి అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం మంత్రి ఎంపీ కలెక్టర్ స్వయంగా అక్కడికి వచ్చిన వారికి అల్పాహారం వడ్డించారు. ఈసందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం 100 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభమయ్యాయని, దానిలో భాగంగా రామచంద్రపురం పాత బస్టాండ్ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ అన్న క్యాంటీన్లలో సుమారు 350 మందికి ప్రతిరోజు పూటకి కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం,మధ్యాహ్నం సాయంత్రం నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఒకవేళ తాకిడి ఎక్కువయ్యి ఎక్కువ మంది వచ్చినా అందరికీ భోజనం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలకు, వలస కార్మికులకు,భవన నిర్మాణ కార్మికులకు ప్రతిరోజు అల్పాహారం భోజనం అందుబాటులో ఉంచుతామన్నారు. పేదలకు అన్నం పెట్టే దిశగా ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీలు నెరవేరుస్తూ అన్న క్యాంటీన్ పునః ప్రారంభించిందని,వారానికి రెండు మూడు రోజులు మంత్రి కూడా అన్నా క్యాంటీన్లో నాణ్యతను ధ్రువీకరించడానికి అల్పాహారం భోజనం చేస్తానని తెలిపారు. ప్రస్తుతం 100 అన్న క్యాంటీన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామని త్వరలో మరో 75 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని మంత్రి పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ల లో ఉదయం అల్పాహారం రెండుపూట్ల భోజనం సరఫరా, క్యాంటీన్ల నిర్వహణ, విద్యుత్ టెలిఫోన్ బిల్లులు సిబ్బంది జీతాలకు తదితరాలకి సుమారుగా రోజుకు ఒక వ్యక్తికి 90 రూపాయలు ఖర్చవుతుందని,కానీ ప్రభుత్వం 15 రూపాయలకే ప్రతిరోజు ఆహార అందిస్తుందని,మిగతా 75 రూపాయలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ భోజనం లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు 2014 -19 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారంభించిందని,కానీ గత ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ కొనసాగించలేదని. నిరుపేదలు వలస కార్మికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో అన్నా క్యాంటీన్ ని పునః ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వంద అన్నా క్యాంటీన్లను ఇప్పటివరకు ప్రారంభించామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నా క్యాంటీన్లో ఎవరైనా భోజనం చేయొచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్, రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,అన్న క్యాంటీన్ల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## పైశాచిక చర్యలకు నిరసనగా
# క్యాండిల్ ర్యాలీ

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కోల్ కత్తా లో వైద్య కళాశాల లో ట్రైని లేడి డాక్టర్ పై జరిగిన పైశాచిక చర్యలకు నిరసనగా అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆజాద్ నాగసుధా కొండ ఆద్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలి చేసి నివాళులు అర్పించడం జరిగింది. క్రీడా భారతీ జిల్లా అధ్యక్షులు అల్లాడ శరత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంత కఠినమైన చట్టాలు తెచ్చిన మహిళల పై పైశాచిక చర్యలు ఆగడం లేదు అని ఇలాంటి చర్యలకు దోషులను అరబ్ దేశాలలో విధంగా ప్రజల ముందు ఉరి తియ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధా కొండ మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే వైద్యుల పై ఇలాంటి చర్యలు సబబు కాదు అని ప్రజలకు ఆపద వస్తే ప్రాణాలు కాపాడే వైద్యులకు ఆపద వస్తే ప్రజలు అంతా వారికి మద్దతు గా నిలవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ ఫౌండేషన్ సెక్రటరీ ఈవని విశ్వేశ్వర శర్మ,ఆజాద్ ఫౌండేషన్ సభ్యులు రంకిరెడ్డి కాశి, బి . జె.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బరావు, పప్పుల రాంబాబు, దంగేటి రమణ, పావులూరి వెంకట్,ఆప్టికల్ రమణ,చింతాపల్లి చిన్న, కొత్తపల్లి వంశి, కుడుపూడి వెంకట్, అడ్డాల కిట్టు, విశాల్ గార్మెంట్స్ హరిష్ సజ్జాని,మేడిచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మైపాల తాతాజీ ఘనంగా
# జన్మదిన వేడుకలు

**తాతాజీ అందరివాడు - ఎమ్మెల్యే గిడ్డి**



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలంలో మాచవరం గ్రామానికి చెందిన ప్రముఖ స్థిరాస్తి వ్యాపారకుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు మైపాల తాతాజీ జన్మదిన వేడుకలు శుక్రవారం తాతాజీ అభిమానులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలో పలుచోట్ల మైపాల తాతాజీ ఫ్లెక్సీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి పి. గన్నవరం ఎమ్మెల్యే గిడి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైపాల తాతాజీ అందరివాడు అని అన్నారు. పి గన్నవరం కూటమి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తులలో ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ పరిధిలో ముఖ్య నాయకులతోపాటు పి గన్నవరం నియోజకవర్గంలో జనసేన , తెలుగుదేశం , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ముప్పూటలా
# అన్నా క్యాంటీన్ అన్నం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుపేదలు అందరకూ నామ మాత్రపు ధరలకే అన్న క్యాంటీన్లలో రోజూ ముప్పూటలా సుష్టుగా అన్నం దొరుకుతుందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనావాసు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తొలి దఫాలో 100 అన్న క్యాంటీన్ల ప్రారంభం అయ్యిన నేపథ్యంలోనే పిఠాపురం నియోజవర్గం పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో అన్న క్యాంటీన్ను వద్దన సాలకు రిబ్బన్ కత్తిరించి శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఎన్.డి.ఎ. కూటమి నేతలైన పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యస్.వి.యస్.ఎన్. వర్మ, పిఠాపురం నియోజవర్గం బిజెపి ఇంచార్జ్ బుర్ర కృష్ణంరాజు సమక్షంలో జరిగిన ఈ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీనివాస్ తన స్పందనను ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లు పునర్ ప్రారంభించిన కారణంగా బడుగు, బలహీన వర్గాల, పేదవారు మూడు పూటలా ఆకలిని తీర్చుకో గలుగు తారని, కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి విడతగా 100 అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించడం రాష్ట్ర ప్రజలు అందరికీ మేలు కరమైన, సంతోషదాయకం అయిన విషయమని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుపేద ప్రజల ప్రభుత్వం ఏర్పడిందని గర్వంగా చెప్పడానికి కారణం అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభమే ఒక నిదర్శనమని జ్యోతుల శ్రీనివాసు ఆ ప్రకటనలో తెలియ జేశారు.

# అందాల ముద్దుగుమ్మ



కన్నడ సినిమా గిల్లి తో 2009 లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు తెలుగు లో 2011 సంవత్సరంలో కెరటం సినిమా తో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా నిరాశ పరిచినా కూడా 2013 లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమా ఆమె కెరీర్ కి టర్నింగ్ పాయింట్. లౌక్యం, పండగ చేస్కో, సరైనోడు, ధృవ, నాన్నకు ప్రేమతో, స్పైడర్ ఇలా వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో దాదాపు అయిదు ఆరు ఏళ్ల పాటు నటించిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ కు గత కొంత కాలంగా ఆఫర్లు చాలా తక్కువ అయ్యాయి. ఈ మధ్య కాలంలో రకుల్ సోషల్ మీడియాకే పరిమితం అయ్యింది. సినిమాలు పెద్దగా చేయకున్నా కూడా రకుల్ ప్రీత్ సింగ్ కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని ఆమె సోషల్ మీడియా పోస్ట్ లకు వస్తున్న రీచ్ ను బట్టి అర్థం అవుతుంది. హీరోయిన్ గా రకుల్ ప్రీత్ సింగ్ మళ్లీ పూర్వ వైభవం తెచ్చుకుని తీరుతుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసిన సమయంలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజా రెడ్ డ్రెస్ లో అందాల విందు చేస్తూ రకుల్ షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లోజప్ లో అందాల రకుల్ ఎద సౌందర్యంకు నెటిజన్స్ నోరు వెళ్లబెడుతున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ రకుల్ ప్రీత్ సింగ్ సొంతం అంటూ ఈ ఫోటోలతో మళ్లీ నిరూపితం అయ్యింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో ఒక హిందీ సినిమా మరియు ఒక తమిళ సినిమా ఉంది. ఈ రెండు సినిమాలు విజయాలను సొంతం చేసుకుంటే సౌత్ మరియు నార్త్ లో ఈ అమ్మడు బిజీ అయ్యేనా అనేది చూడాలి. టాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు మళ్లీ నటించాలని ఆశ పడుతుంది.

సినీ వాయిస్ CINEMA

తాజాగా తాప్సీ పన్ను షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో గుబులు రేపుతోంది. మునుపటి కంటే ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది ఈ లుక్ లో. అవును..! మాథియాస్ బో అందుకే పడిపోయాడు తాప్సీకి. దాదాపు దశాబ్ద కాలం పాటు సుదీర్ఘంగా ప్రేమాయణం సాగించిన తాప్సీ పన్ను అతడితో పరిచయం అయిన వెంటనే పడిపోలేదు. మొదటి చూపులోనే ప్రేమలో పడిపోలేదని ఇంతకుముందే తాప్సీ వెల్లడించింది. అతడు బోలెడన్ని టెస్టులు పాసయ్యాకే ప్రేమలో



## మతి చెడింది ఇందుకే

పడ్డానని తాప్సీ తెలిపారు. అయితే మాథియాస్ బో తాప్సీకి ఎందుకు పడిపోయి ఉండొచ్చు! అంటే.. ఇదిగో ఇక్కడ సమాధానం స్పష్టంగా ఉంది. తాప్సీ ఒక తెలుగింటి అమ్మాయిలా.. భారతీయ వనితలా చీరలో కవ్విస్తున్న తీరు దీనికి కారణం కావొచ్చు. విదేశీ వనితలతో పోలిస్తే భారతీయ స్త్రీల అందం హొయలు అంతా చీరలోనే దాగి ఉంది. అందుకే తాప్సీని చీరలో చూసి అతడు ఫ్లాట్ అయిపోయి ఉంటాడని అభిమానులు ఊహిస్తున్నారు. ప్రఖ్యాత కాస్మోపాలిటన్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాప్సీ తన ప్రేమాయణం గురించి ఓపెనైంది. మాజీ బ్యాడ్మింటన్ ఆటగాడు, కోచ్ అయిన మాథియాస్ బో ఇటీవలే తాప్సీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఇది రహస్య పెళ్లి కావడంతో పూర్తిగా బయటి ప్రపంచానికి క్లారిటీ లేదు. మరోవైపు తాప్సీ పన్ను పెళ్లి తర్వాత వరుస ఫోటోషూట్లతో అభిమానులకు టచ్ లోకి వస్తోంది. తాజాగా తాప్సీ పన్ను షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో గుబులు రేపుతోంది. మునుపటి కంటే ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది ఈ లుక్ లో. ఎర్ర కోకలో తాప్సీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. అలా నది ఒడ్డున ఆహ్లాదంగా ప్రశాంతవదనంతో తాప్సీ ఒక అందమైన పుష్పాన్ని వీక్షిస్తూ మైమరిచిపోయి కనిపిస్తోంది. ఆ రింగుల జుత్తు.. కాలికి కట్టిన తాయత్తు కాంబినేషన్ ఏంటో కానీ గమ్మత్తయిన తాప్సీ వ్యక్తిత్వానికి సింబాలిక్ గా కనిపిస్తున్నాయ్. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. మాథియాస్ బో మతి చెడిపోయింది ఇందుకేనా?



# లైగర్ బ్యూటీ చిల్ మూడ్ ఫోజ్

బాలీవుడ్ స్టార్ నటుడు చుంకీ పాండే కూతురు అనన్య పాండే బాలీవుడ్ లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. టాలీవుడ్ లో విజయ్ దేవరకొండతో కలిసి లైగర్ సినిమాలో నటించింది. లైగర్ సినిమా నిరాశ పరచడంతో బాలీవుడ్ కే పరిమితం అయ్యింది. ప్రస్తుతం హిందీలో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాధారణంగా అనన్య పాండే రెగ్యులర్ గా స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కానీ ఈసారి స్కిన్ షో చేయకుండా విభిన్నమైన ఔట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కాస్ట్యూమ్ లో కూడా భలే ఉందే అంటూ నెటిజన్స్ అనన్య పాండే షేర్ చేసిన ఈ పిక్స్ గురించి మాట్లాడుతున్నారు. చిల్ మూడ్ లో ఉన్నట్లుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఆకట్టుకుంది. లైట్ పింక్ కలర్ డ్రెస్ లో అందాల అనన్య పాండేను చూడటం బాగుంది అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో అనన్య పాండే గత ఫోటోల మాదిరిగానే ఈ ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో మళ్లీ ఈ అమ్మడు సినిమాలు చేయాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. స్టార్ హీరోలకు ముందు ముందు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ అయ్యే అవకాశాలు లేక పోలేదు.

క్రీడా వాయిస్

# సచిన్‌కు రూ.2.15కోట్లు



ప్రో కబడ్డీ సీజన్-11 వేలంలో సచిన్ తన్వార్ అత్యధిక ధరను పలికిన ఆటగాడిగా నిలిచాడు. సచిన్‌ను రూ.2.15కోట్లకు తమిళ్ తలైవాస్ తొలిరోజు వేలంలో కొనుగోలు చేసింది. ఇరాన్‌కు చెందిన మహ్మద్రేజను రూ.2.07కోట్లకు హర్యానా స్టీలర్స్ కొనుగోలు చేసింది. దీంతో 2024వేలంలో అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా మహ్మద్రేజ నిలిచాడు. ఆ తర్వాత భారత్‌కే చెందిన గుమన్‌సింగ్‌ను రూ.1.97కోట్లకు గుజరాత్ జెయింట్ కొనుగోలు చేసింది. గురువారం జరిగిన తొలిరోజు వేలంలో 11మంది ఆటగాళ్లను అత్యధిక ధరకు 12 ఫ్రాంచైజీలు కొనుగోలు చేసేందుకు పోటీపడ్డాయి. ఇక శుక్రవారం జరిగిన రెండోరోజు వేలంలో అజిత్ వి కుమార్ రూ.66లక్షలకు పుణేరి పల్టన్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడం మినహా.. అన్ని ఫ్రాంచైజీలు రూ.13 రూ.9లక్షలకు మాత్రమే ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపాయి. గత సీజన్‌లో తెలుగు టైటాన్స్‌కు ఆడిన పవన్ కుమార్ రూ.1.72కోట్లతో ఆ ఫ్రాంచైజీ వద్దే ఉండగా.. ఇరాన్ డిఫెండర్ ఫజల్ అత్రాచలీని రూ.50లక్షలకు కొనుగోలు చేసి వారియర్స్ తమ డిఫెన్స్‌ను మరింత పటిష్టం చేసుకుంది. గుర్‌దీప్, జంగ్ కున్ లీ(పట్నా పైరట్స్), మహ్మద్ నబీభక్షు (గుజరాత్), అమీర్ హొసైన్(తమిళ్ తలైవాస్) కనీస ధర రూ.13లక్షలకు కొనుగోలు చేశాయి. రాహుల్ చౌదరి, అజిత్ వి.కుమార్, భవాని రాజ్‌పుత్‌లను ఈసారి ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు.

# జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి', ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

## ముఖ్యఅతిథిగా ఆదోని ఎమ్మెల్యే.. ఈ ఆదివారం మీ జీ తెలుగులో!




రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ : ఆరంభం నుంచే అంతులేని వినోదం అందించడమే లక్ష్యంగా రియాలిటీ షోలు, సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోన్న ఛానల్ జీ తెలుగు. ప్రేక్షకులకు మరింత వినోదం అందించేందుకు నేరుగా తమ అభిమాన బుల్లితెర నటీనటులను కలిసే అవకాశం అందిస్తూ ఆదోనిలో ఆగస్ట్ 10 శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది. అంతేకాదు! వారం వారం సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైంది. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే! జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. మీ అభిమాన యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతం గా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. అభిమానుల కోలాహలంతో నిండిన ఈ వేదికపై మా అన్నయ్య సీరియల్ జంట గంగ(గోకుల్ మీనన్)-శివ(స్మృతి కశ్యప్) వివాహతంతు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి లాస్య పురోహితుడి పాత్ర పోషించి అందరినీ కడుపుబ్బా నవ్వించింది. అంతేకాదు, ఈ వేదికపై నటీనటులంతా రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక, ఎవర్గ్రీన్ సరిగమప గాయకులైన లక్ష్మీగాయత్రి, సమీర ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తుకుంది. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని శాసనసభ సభ్యులు పీ.వీ. పార్థసారథి హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ వేదికపై నిరుపేదల కోసం సోషల్ వెల్ఫేర్ సొసైటీని నిర్వహిస్తూ ప్రజాసంక్షేమం, సేవ కోసం పాటుపడుతున్న సునీతను సన్మానించారు. అంతేకాదు.. వీకెండ్ వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ప్రేమలు సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ తెలుగు. గిరీష్ ఎ.డి దర్శకత్వం వహించిన ప్రేమలు సినిమా కథ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన సచిన్ (నస్లెన్ కె. గఫూర్) చుట్టూ తిరుగుతుంది. యు కే వెళ్ళాలకున్న సచిన్ వీసా దరఖాస్తు తిరస్కరించబడుతుంది. సచిన్ తన స్వగ్రామంలో ఉండటం ఇష్టంలేక తన స్నేహితుడు అమల్ డేవిస్ (సంగీత్ ప్రతాప్) సహాయం కోరతాడు. హైదరాబాద్ లో గేట్ కోచింగ్ తీసుకోవాలనుకున్న అమల్ సచిన్ ను వెంట తీసుకెళ్తాడు. ఓ పెళ్లిలో రీను (మమితా బైజు)ను కలిసిన సచిన్ వెంటనే ఆమెతో ప్రేమలో పడతాడు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది తెలియాలంటే ప్రేమలు సినిమా చూడాల్సిందే!

# 84మంది అథ్లెట్లతో భారత బృందం

## పారా ఒలింపిక్స్ ప్రారంభోత్సవ పతాకధారులుగా భాగ్యశ్రీ, సుమిత్... కేంద్ర క్రీడల శాఖల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ



పారా ఒలింపిక్స్‌లో భారత ప్రారంభోత్సవ వేడుకల పతక ధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిమ్ వ్యవహరించనున్నారు. 84మంది అథ్లెట్లతో కూడిన భారత బృందం ముందు వీరు నడవనున్నట్లు భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఎ) శుక్రవారం వీడ్కోలు సభను నిర్వహించింది. కేంద్ర క్రీడల శాఖామంత్రి డా.మన్సుక్ మాండవీయ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. పారా ఒలింపిక్ ఆఫ్ ఇండియా(పిసిఐ) అధ్యక్షులు, పారా ఒలింపిక్స్‌లో రెండు స్వర్ణ పతకాలు సాధించిన దేవేంద్ర ఝజారియా భారత బృందంతో వెళ్లనున్నారు. పారా ఒలింపిక్స్ ప్రారంభోత్సవాలకు ఫ్లాగ్‌బేరర్లుగా మహారాష్ట్రకు చెందిన భాగ్యశ్రీ జాదవ్, సుమిత్ అంతిల్ వ్యవహరించనున్నారు. జాధవ్ షాట్‌పుట్ క్రీడాకారిణి కాగా.. ఎఫ్ 34 కేటగిరీలో నిలకడైన ప్రదర్శన చేస్తోంది. జావెలిన్‌త్రో స్టార్ సుమిత్ అంతిల్ ఎఫ్ 64 కేటగిరీలో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. టోక్యో పారా ఒలింపిక్స్‌లో అతడు 68.55 మీటర్లు విసిరి బంగారు పతకాన్ని సాధించాడు. 2020 టోక్యో పారాఒలింపిక్స్‌లో భారత్ 54మంది అథ్లెట్లతో వెళ్లి.. 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలతో సహా మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. పారిస్‌లో పారా ఒలింపిక్స్ ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 8వరకు జరగనున్నాయి.

పారా ఒలింపిక్స్‌కు భారత బృందం ఇదే..

ఆర్చరీ: హర్విందర్ సింగ్, రాకేశ్ కుమార్, శ్యామ్ సుందర్ స్వామి, పూజ, సరిత, షీతల్ దేవి

అథ్లెటిక్స్: దీప్తి జీవాంజి, సుమిత్ అంతిల్, సందీప్, అజీత్ సింగ్, సుందర్ సింగ్ గుర్జార్, రింకు, నవ్‌దీప్, యోగేశ్, ధరంబిర్, అమిత్ కుమార్, నిషాద్ కుమార్, రామ్ పాల్, మరియప్పన్ తంగవేలు, శైలేష్ కుమార్, శరద్ కుమార్, సచిన్ సర్జేరావు ఖిలారి, మహమ్మద్ యాసెర్, రోహిత్ కుమార్, ప్రీతి పాల్, భాగ్యశ్రీ మాధవ్‌రావు జాధవ్, మను, ప్రవీణ్‌కుమార్, రవి రొంగలి, సందీప్ సంజరు గుర్జార్, అరవింద్, దీపేశ్ కుమార్, ప్రవీణ్ కుమార్, దిలీప్ మహదు సోమన్ రానా, హొకటో సేమ, సాక్షి కసానా, కరమ్ జ్యోతి, రక్షిత రాజు, అమిషా రావత్, భవనాబెన్, సిమ్రన్, కంచన్ లఖాని

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com